KANCHARLA
# మనసులోమాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక

## అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ |
| గుంటూరు | బాపట్ల | ప్రకాశం |

ఆదివారం 31 మే 2026 పేజీలు 16

# సత్యాజీ మా బడా సాబ్



**విజయవాడ, మే 30 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) :**

"సత్యాజీ..మా బడా సాబ్" అంటూ కేంద్ర వస్త్ర, జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఆప్యాయంగా పలకరించారు. ఇందుకు విశాఖ విమానాశ్రయం శనివారం వేదిక నిలిచింది.సత్యకుమార్ యాదవ్ తో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని పంచుకుంటూ, ఆప్యాయంగా "సత్యాజీ బడా సాబ్", "సత్యాజీ మా నాయకుడు" అంటూ గతంలో వారి ఇరువురు కలిసి పనిచేసిన సందర్భాలను కేంద్ర మంత్రి గుర్తు చేసుకున్నారు. ..మిగతా 2లో



## పేట పోక్సో కేసులో నిందితుడికి 3 ఏళ్ల శిక్ష

- విశాఖ స్పెషల్ హోమ్‌కు తరలింపు

**చిలకలూరిపేట రూరల్ మే30 మనసులో మాట:**

2022లో పేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక ఐదేళ్ల బాలికపై పోక్సో కేసులో నిందితుడికి కోర్టు మూడు సంవత్సరాల శిక్ష విధించింది. ఈ శిక్షా కాలాన్ని అనుభవించేందుకు నిందితుడిని విశాఖపట్నంలోని స్పెషల్ హోమ్‌కు పంపాలని ..మిగతా 3లో




## ప్రతిష్టాత్మకంగా జూన్ 21న
# యోగాంధ్ర @2026

- జూన్ 7 నుంచి 14 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర
- రాజధాని అమరావతిలో 25 వేల మందితో రాష్ట్ర స్థాయి కార్యక్రమం
- వెయ్యి మందితో జిల్లా కేంద్రాల్లో యోగా ఈవెంట్స్
- రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కోటి మంది పాల్గొనేలా కార్యాచరణ
- యోగాంధ్ర 2026 పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, మే 30 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) :**

రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఘనంగా యోగాంధ్ర2026 నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా డే నిర్వహణకు సంబంధించి మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష చేశారు. ఈ సందర్భంగా యోగాంధ్ర 2026పై తలపెట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. యోగాంధ్ర 2026 కార్యక్రమంలో భాగంగా జూన్ 7 నుంచి 14 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాజధాని అమరావతిలో 25 వేల మందితో నిర్వహించే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. రాజధాని ప్రాంతంలోని కృష్ణా నదీ వంతెనపై యోగా ..మిగతా 2లో

## కన్వొకేషన్ ఏర్పాట్లపై వీసీ చంద్రశేఖర్ పరిశీలన

**విజయవాడ, మే 30 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి) :**

డాక్టర్ ఎన్.టి.ఆర్. యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్డాక్టర్ పి. చంద్రశేఖర్ సోమవారం నిర్వహించనున్న 29, 30వ స్నాతకోత్సవాల ఏర్పాట్లను శనివారం సాయంత్రం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వేదిక, అతిథుల కూర్చునే ఏర్పాట్లు, పట్టభద్రుల ప్రవేశం, భద్రతా చర్యలు, పార్కింగ్, విద్యుత్, తాగునీరు తదితర సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్, డాక్టర్ ఎన్.టి.ఆర్. యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ తోపాటు ఇతర ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే పట్టభద్రులు, అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.





## మహిళా భద్రత, సాధికారతపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన

- ఆపరేషన్ దండాయన పోస్టర్ ఆవిష్కరణ
- మహిళలపై నేరాలకు పాల్పడితే దండన తప్పదు
- ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్

3

# మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక నిఘా

- మాదకద్రవ్యాల రహిత జిల్లా గా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం..
- మత్తు పదార్థాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్




2

# సత్యాజీ మా బడా సాబ్ కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ అప్యాయ పలకరింపు

**(మొదటి పేజీ తరువాయి)**

కేంద్ర మంత్రికి సత్యకుమార్ కృతజ్ఞతలు

దేశంలో మంజూరైన ఏకైక మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గానికి మంజూరు చేసినందుకు కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కు మంత్రి సత్యకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హ్యాండ్లూమ్ రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమం, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై వారివురు చర్చించారు. మరోవైపు బీజేపీ జాతీయ సహ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) శివప్రకాశ్ జీని కూడా మంత్రి సత్య కుమార్ కలుసుకున్నారు.



# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

**రెంటచింతల మే 30 (మనసులో మాట)**

ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాచర్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేషిరెడ్డి సూచించారు. శనివారం స్థానిక వైఆర్ ఎస్ హై స్కూల్ ఆవరణలో షేక్ దాదాసాహెబ్ చారిటబుల్ ట్రస్ట్, ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వృద్ధులు, విద్యార్థులు, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు నిర్దిష్ట వ్యవధిలో కంటి పరీక్షలు చేయించుకోవటం ఎంతో అవసరం అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. శిబిరంలో వైద్యులు 527 మందికి కంటి పరీక్షలు జరుపగా, 124 మందికి కంటి శస్త్ర చికిత్సకు అర్హులుగా భావించి శంకర్ కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు షేక్ వశీం మీరా, అశ్విని, ఈశ్వర్ కాలేజీ చైర్మన్ షేక్ మీరావలి, కరస్పాండెంట్ షేక్ కరీం మహబుబ్దీన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిష్టాత్మకంగా జూన్ 21న యోగాంధ్ర@2026

**(మొదటి పేజీ తరువాయి)**

కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వెస్ట్ బైపాస్ రోడ్ నిర్మాణంలో భాగంగా నదిపై నిర్మించిన బ్రిడ్జిపై కార్యక్రమం ఇంటర్నేషనల్ యోగా డే జూన్ 21న నిర్వహిస్తారు. అలాగే అదే రోజు జిల్లా కేంద్రాల్లో 1000 మందితో నిర్వహించే కార్యక్రమాల్లో మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లో, అన్ని స్థాయిల్లో, అన్ని విభాగాల్లో నిర్వహించాలని సీఎం సూచించారు. మొత్తంగా కలిపి కోటి మంది భాగస్వాములు అయ్యేలా కార్యాచరణ సిద్ధం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న 1.50 లక్షల మంది ట్రైనర్లకు అదనంగా మరో లక్ష మందిని ట్రైనర్లుగా చేసేందుకు అవసరమైన శిక్షణ ఇస్తారు. ఒక జిల్లా ఒక థీమ్ తో 14 రోజుల యోగాంధ్ర నిర్వహిస్తారు. జిల్లాల్లో యోగాంధ్ర నిర్వహణకు జిల్లాకు రూ.25 లక్షల చొప్పున నిధులు కేటాయించారు.

**అన్ని శాఖల సమన్వయం... కోటి మంది భాగస్వామ్యం**

ఆరోగ్య, మానవవనరులు, మునిసిపల్, పంచాయతీ రాజ్, దేవాదాయ, ఐటీ శాఖల సమన్వయంతో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రతి జిల్లాలోని రెండు ప్రముఖ టూరిస్టు ప్రాంతాల్లో అంటే 56 టూరిస్టు కేంద్రాల్లో ప్రత్యేక సెషన్స్ నిర్వహిస్తారు. ఒక రోజు రెండు జిల్లాల చొప్పున 500 మందితో టూరిస్టు ప్రాంతాల్లో యోగా నిర్వహిస్తారు. అలాగే 14 రోజుల పాటు పార్కులు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామం కార్యాలయాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తారు. యోగాంధ్ర ఈవెంట్స్ కు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవార్డులు చేస్తారు.



**యోగాపై మంతెన సత్యనారాయణ రాజు ప్రత్యేక వీడియోలు**

రాష్ట్ర ప్రభుత్వ యోగా, నాచురోపతి విభాగ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు యోగాంధ్ర నిర్వహణకు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. యోగాపై అవగాహనకు, శిక్షణకు తాను చేపట్టిన కార్యక్రమాలను సత్యనారాయణ రాజు సీఎంకు వివరించారు. 90 ఆసనాల వీడియోలు, 21 ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఆసనాలు వీడియోలు, రోజు వారీ సాధన కోసం యోగాసనాలు, ప్రాణాయామంపై 7 వీడియోలు, యోగా సందేహాలు ప్రశ్నలుసమాధానాలపై చేసిన వీడియోలను పబ్లిక్ డొమైనులో పెట్టనున్నట్లు తెలిపారు. మీడియా, సోషల్ మీడియా, వివిధ డిజిటల్ ప్లాట్ ఫామ్స్ ద్వారా వీటిని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. 8142404888 నెంబర్ కు హాయ్ అని మెసేజ్ పంపడం, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఈ వీడియోలను డౌన్ లోడ్ చేసుకోవచ్చని సత్యనారాయణ రాజు వివరించారు. సమీక్షలో మంత్రులు నారాయణ, సత్యకుమార్, ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్ తో పాటు సీఎస్ సాయి ప్రసాద్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, కమిషనర్ వీర పాండియన్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలు, హాట్ స్పాట్‌ల్లో అవగాహన కార్యక్రమాలు

**విజయవాడ, మే 30 (మనసులో-మాట ప్రతినిధి) :**

మాదక ద్రవ్యల మత్తుతో యువత విలువైన జీవితం చిత్తు కాకూడదని మాదకద్రవ్యల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యాసంస్థలు, హాట్ స్పాట్ల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లా గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకై ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్ నార్కో కోఆర్డినేషన్ సెంటర్ జిల్లా స్థాయి సమన్వయం సమావేశం శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి లక్ష్మీశ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో డ్రగ్స్‌పై దండయాత్ర విజయం, జిల్లాలో నిర్వహిస్తున్న విస్తృత అవగాహన కార్యక్రమాలు, ఈగల్ ఆపరేషన్స్, డీ అడిక్షన్ కేంద్రం సేవలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, హాట్ స్పాట్స్ తనిఖీలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవించే వ్యక్తిని మాత్రమే కాకుండా వారికి సంబంధించిన మొత్తం కుటుంబంపై తీవ్రంగా ప్రభావాన్ని చూపుతుందన్నారు. డ్రగ్స్ సేవించడం వలన శరీరం మనస్సు సమాజిక జీవితం చిన్న భిన్నమవుతుందన్నారు. శరీరక ఆనారోగ్యంతో పాటు గుండె జబ్బులు కాలేయం, ఊపిరితిత్తుల సమస్యల బారిన పడి రోగనిరోధక శక్తి తగ్గడం ద్వారా ప్రాణాపాయస్థితికి చేరుకోవాల్సి వస్తుందన్నారు. మానసిక ఆందోళన జ్ఞాపకశక్తి తగ్గడం ఏకాగ్రత లోపించడం తదితర కారణాలతో డిప్రెషన్‌కి లోనై కుటుంబ కలహాలు ఆర్థిక ఇబ్బందులతో పాటు చట్టపరమైన చిక్కులను ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. ఈ క్రమంలో డ్రగ్స్ ఆనవాళ్లను సమూలంగా తొలగించే సంకల్పంతో ఈగల్, పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం తదితర సమన్వయ శాఖల భాగస్వామ్యంతో పెద్దఎత్తున నిర్వహించిన డ్రగ్స్‌పై దండయాత్ర విజయవంతమైందన్నారు. జిల్లాలోని గుర్తించిన సుమారు 150 హాట్‌స్పాట్‌ల్లో కీలకమైన ప్రాంతాల్లో రాత్రిపూట కూడా అత్యాధునిక నైట్ విజన్ డ్రోన్లతో నిఘా ఉంచాలని సూచించారు. మాదక ద్రవ్యాలపై పోరులో స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. 1972 టోల్‌ఫ్రీ నంబరు గురించి ప్రజలకు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరముందన్నారు. మాదకద్రవ్య సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ చేయిచేయి కలిపి అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈగల్ స్టాల్‌స్‌తో ప్రజాబాహుళ్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదక ద్రవ్యలను సమూలంగా నివారించేందుకు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సూచించారు.

పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థతో పాటు సమాజాన్ని అస్తవ్యస్తం చేసే మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మాదక ద్రవ్యల సరఫరా వినియోగం చేసే వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని పటిష్టమైన పోలీస్ నిఘాను ఏర్పాటు చేసి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిని గురించి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యల నిర్మూలన వినూత్న కార్యక్రమాలను ఉద్యమంగా నిర్వహించి యువతలో అవగాహన కల్పిస్తున్నామని సీపీ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. హాట్‌స్పాట్ ప్రాంతాలతో పాటు రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లోనూ నిఘా పెంచాడంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ చెల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు నివారణపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పోలీస్ కమీషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆవిష్కరించారు.

**కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత,**

ఏ డి సి పి లలిత కుమారి, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి ఎం ఫణి దూర్జటి, డిఇవో చంద్రకళ. ఈగల్ అధికారులు ఎం.రవీంద్ర, సంక్షేమ శాఖ ముఖ్యకార్యనిర్వహణ అధికారి డా. కొల్లేటి రమేష్, హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు ఎం అనిల్ కుమార్, ప్రముఖ ఫిజియాలజిస్ట్ ఆకర్ష ఫౌండేషన్ సైకాలజిస్టులు డా. శంకర్‌రావు, నవజీవన్ బాల్ భవన్ ప్రతినిధి శేఖర్‌బాబు, ఫోరం ఫర్ చెల్డ్ రైట్స్ కో ఆర్డినేటర్ ఆరవ రమేష్,వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA

# ముగిసిన శ్రీ వేంకటేశ్వర స్వామి గానామృతం

**తెనాలి మే30(మనసులో మాట)**

లక్ష్మీ నారాయణ స్వరూపమైన శ్రీ వేంకటెశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో భూదానం చేయడం ద్వారా 16తరాలవారు తరిస్తారని భూదానం ఆవశ్యకతను, జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయ ఆగమ విభాగాదిపతి, టీటీడీ ఆగమ సలహాదారులు వేదాంతం శ్రీ విష్ణు భట్టాచార్యులు భక్తులకు వివరించారు.



స్థానిక బాలాజీరావుపేట ప్రియాడీలక్స్ ఎదుట, నారాయణ అష్టాక్షరీ క్షేత్రం గా రూపుదిద్దుకోనున్న కోట బద్రీనాథ్ గుప్తా స్థలం నందు శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృత కార్యక్రమం 49 శనివారం ఘనంగా ముగిసింది. శ్రీ భూ సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం లక్ష్యంగా ఏడుకొండల స్వామికి ఏడు శనివారములు,శ్రీ వెంకటేశ్వర గానామృత సేవ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ వేదాంతం విష్ణు భట్టాచార్యులు శ్రీ వెంటేశ్వర గానామృత సేవ నిర్వహణ పట్ల ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఆలయ వ్యవస్థ ప్రాధాన్యతను ఆయన వివరించారు. సర్వ ప్రాణులలో నరజన్మ ఉత్తమమైనదని ,ప్రతి భక్తుడు శరణాగతి తత్వం అలవర్చుకోవాలన్నారు. మనుధర్మం ప్రకారం ధర్మబద్ధమైన సంపాదనలో రూపాయిలో 16పైసలు ధర్మం చేయాలని చెప్పారు. దైవ సన్నిధానంలో పొందే ఆనందానికి అవధులు గాని,రూపం గాని లేవని, ఆ ఆనందం అనుభవం ఇచ్చే అనుభూతి అన్నారు. కల్యాణ వెంకటేశ్వర ఆలయం ద్వారా శ్రీమన్నారాయణుడే ఈ ప్రాంగణంలో కొలువై ఉంటారనే భావన వ్యక్తం చేశారు. ప్రకృతి పురుషులైన లక్ష్మీ నారాయణుల దివ్యానుగ్రహం ఉంటేనే,అన్ని విధాలుగా స్వామి సేవ చేసుకునే భాగ్యం లభిస్తుందని, ఏడుకొండల స్వామి ఆలయ నిర్మాణ సంకల్పంలో అందరి భాగస్వామ్యం ద్వారా త్వరలోనే కార్యరూపం దాల్చనుందని పేర్కొన్నారు. ఆగమ ప్రకారం అన్నీ సక్రమంగా ఉన్నాయని, నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం మహా క్షేత్రంగా పరిడవిల్లనుందని అన్నారు. కార్యక్రమంలో త్రీ టౌన్ సి ఐ, ఎస్. సాంబశివరావు ఆత్మీయ అతిధిగా పాల్గొని స్వామి సేవలో తరించారు. శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్. వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఏడుకొండల స్వామికి ఏడు శనివారములు ఘనంగా పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, ఆదివారం స్వామివారికి ఉదయాస్తమసేవ కార్యక్రమాన్ని ఇదే ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సుప్రభాత సేవ నుండి పవళింపు సేవ వరకు, తిరుమలలో నిర్వహించే తీరుగా స్వామివారికి అర్చనాది కైంకర్యములు ఉంటాయని, భక్తులు యావన్మంది కార్యక్రమంలో పాల్గొని, కార్యక్రమాలను తిలకించి, ట్రస్ట్ లక్ష్యసాధనలో భక్తులు తమ శక్తానుసారము సహకరించాలని కోరారు. తొలుత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ నేతృత్వంలో మహిళలు విశేష పూజలు నిర్వహించి గానామృతాన్ని భక్తిశ్రద్ధలతోఆలపించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మూర్తి వెంకటేశ్వర రావు,మదుపల్లి చంద్రశేఖర్, గుడివాడ బాలకృష్ణ ,జంజం రామారావు, ట్రస్టు జీవితకాల సేవా సభ్యులు మాజేటి వెంకటేష్ ,కట్టమూరి రమణ కుమార్,తుమ్మలపెంట శ్రీనివాసులు ,అంబటి శ్రీనివాసరావు, సుగ్గుల మల్లికార్జునరావు, గోలి సోమశేఖర్, సంకీర్తన బృందం సభ్యులు, ట్రస్టు సభ్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



# విద్యార్థులకు ఆధ్యాత్మిక శిక్షణా తరగతులు

**తెనాలి మే30(మనసులో మాట)**

స్థానిక రామలింగేశ్వరపేటలోని శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉచిత ఆధ్యాత్మిక వేసవి శిక్షణా తరగతులు ఆధ్యాత్మిక వాతావరణంలో శనివారం ఘనంగా ముగిసాయి. వేసవి సెలవుల్ని దృష్టిలో పెట్టుకుని దేవాలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధ్యాత్మిక విషయాల పట్ల అవగాహన కల్పిస్తూ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈ.వో హరిప్రసాద్ తెలిపారు. శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ తెలుగు మాస్టర్ ములుకుట్ల విశ్వనాథ శర్మ విద్యార్థులకు ఆధ్యాత్మికత ,సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న నాట్య గురువు చల్లా బాలా త్రిపుర సుందరి సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించేలా దేవదాయ శాఖ కార్యక్రమాలను నిర్వహించడం హర్షనీయ మన్నారు. విద్యార్థిని, విద్యార్థులలో ఆధ్యాత్మిక భావన కలిగించేందుకు వేసవి శిక్షణ తరగతులు దోహదపడతాయని పేర్కొన్నారు. ఆలయ ఈ.వో హరిప్రసాద్ చేస్తున్న చర్యలను వక్తలు అభినందించారు. కార్యక్రమంలో శిక్షణ తరగతుల శిక్షకులు త్రిపురారి పట్ల ప్రమీలను సత్కరించి విద్యార్థులకు దేవస్థానం తరపున శిక్షణ సర్టిఫికెట్ను ఈ. ఓ హరిప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు వడ్లమూడి రాఘవేంద్ర వరప్రసాద్, పలువురు స్థానికులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా భద్రత, సాధికారతపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన

**చీరాల మే 30( మనసులో మాట)**

మహిళలపై నేరాలకు పాల్పడితే దండన తప్పదని, మహిళలపై జరిగే నేరాల విషయంలో బాపట్ల జిల్లా పోలీస్ శాఖ 'జీరో టాలరెన్స్' పాలసీని అవలంబిస్తోందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ తెలిపారు. స్థానిక కొత్తపేటలో గల రావి జయలక్ష్మి సుబ్బారాయుడు కల్యాణ మండపంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మహిళల భద్రత, సాధికారతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆపరేషన్ దండాయన" పోస్టర్‌ను జిల్లా ఎస్పీ గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి చీరాల పట్టణం పరిసర ప్రాంతాల నుంచి సుమారు 1,000 మంది మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో మహిళలు, బాలికలపై జరిగే నేరాల విషయంలో పోలీస్ శాఖ 'జీరో టాలరెన్స్' పాలసీని అవలంబిస్తోందన్నారు. నిందితులు ఎంతటి ప్రభావశీలులైనా చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, మహిళా సంబంధిత కేసుల్లో నిర్దేశిత 60 రోజుల్లోగా పక్కాగా దర్యాప్తు పూర్తి చేసి, కోర్టుల్లో చార్జిషీట్ దాఖలు చేయడం తప్పనిసరి చేశామన్నారు.తీవ్రమైన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి, నిందితులకు అత్యంత వేగంగా కఠిన శిక్షలు పడేలా పోలీస్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు. మహిళలపై నేరాలకు పాల్పడితే చట్టం నుంచి తప్పించుకోవడం ఎవరికైనా అసాధ్యమని హెచ్చరించారు. జిల్లాలో మహిళా సంబంధిత కేసుల్లో పక్కా ఆధారాలతో నిందితులకు కోర్టుల ద్వారా కఠిన శిక్షలు పడేలా చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు మహిళలపై నేరాలకు పాల్పడిన 37 మందికి కోర్టుల ద్వారా జైలు శిక్షలు ఖరారయ్యాయని తెలిపారు. ఇందులో 6 మందికి జీవిత ఖైదు, మరో 5 మందికి 20 సంవత్సరాల సుదీర్ఘ జైలు శిక్ష, 26 మందికి పది సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ కాలం జైలు శిక్షలు పడేలా పోలీస్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని తెలిపారు. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహిళా మరియు శిశు భద్రత విభాగం ఐజీ శ్రీమతి రాజకుమారి, ఐపీఎస్ పర్యవేక్షణలో "స్పీడ్ ట్రయల్ మానిటరింగ్" విధానాన్ని ఏపీ పోలీస్ శాఖ పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, గృహహింస, పోక్సో కేసుల్లో నేరస్తులపై శిక్షలు పడేలా చేయడం, నేరాల నియంత్రణ లక్ష్యంగా "ఆపరేషన్ దండాయన" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930, పిల్లలపై వేధింపులు లేదా బాలల రక్షణ కోసం 1098, గృహహింస వేధింపుల కోసం 181 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఒకవేళ ఈ నంబర్లన్నీ గుర్తుంచుకోవడం కష్టమైతే, నేరుగా 112కు కాల్ చేసి సమాచారం అందించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ ఎండి.మోయిన్, సిడిపిఓ ఝాన్సీ రాణి, సెంటెన్స్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మి, మహిళ కళాశాల లెక్చరర్ నీలిమ, గౌతమి కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర ఇతర పోలీసు అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేట పోక్సో కేసులో నిందితుడికి 3 ఏళ్ల శిక్ష

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు జువైనల్ జస్టిస్ బోర్డు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి శోభారాణి ఉత్తర్వులు జారీ చేశారు.

చిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన ఓ మహిళ తన 5 ఏళ్ల కుమార్తెను అమ్మమ్మ వద్ద వదిలి వెళ్లిన సమయంలో ఈ ఘోరం జరిగింది. బాలిక రోడ్డుపై ఆడుకుంటుండగా, నిందితుడు ఆమెను పక్కనే ఉన్న నిర్మాణంలో ఉన్న ఇంట్లోకి తీసుకెళ్లి వేధించాడు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి రూరల్ ఎస్సై వి. బాలకృష్ణ కేసు నమోదు చేయగా, నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ యు. రవిచంద్ర దర్యాప్తు పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు.

పోలీస్ అధికారులకు ఎస్పీ అభినందనలు

పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ ఆదేశాల మేరకు అమలువుతున్న "ట్రైల్ కేసుల ప్రత్యేక పర్యవేక్షణ" ఈ కేసులో సత్ఫలితాలను ఇచ్చింది. నరసరావుపేట డిఎస్పీ ఎం. హనుమంతరావు పర్యవేక్షణలో, చిలకలూరి రూరల్ సీఐ బి. సుబ్బనాయుడు బృందం కోర్టులో సరైన సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.ఎస్.ఎస్. సుకుమార్ కేసు నిరూపణలో కీలక పాత్ర పోషించారు. నిందితుడికి శిక్ష పడేలా శ్రమించిన పోలీస్ అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని ఎస్పీ కృష్ణారావు ప్రత్యేకంగా అభినందించారు.

మనసులోమాట
KANCHARLA



# టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ

**రేపల్లె మే 30మనసులోమాట**


శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి స్వామీజీ దివ్య ఆశీస్సులతో, రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశానుసారం, రామానంద ట్రస్ట్ వాడరేవు చీరాల వారిచే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ బ్రాంచ్ ద్వారా శనివారం ప్రభుత్వ వైద్యశాలలో టీబీ వ్యాధిగ్రస్తులకు 35 మందికి పౌష్టికాహార పోషక పదార్థాల కిట్ల పంపిణీ చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ గణేష్ హాస్పిటల్ హెడ్ నర్స్ ప్రభావతి, రమణ స్టాఫ్ , ఎన్ టీ ఇ పి ఎస్ టి ఎస్ వెంకటేశ్వరావు, శ్రీధర్ ,నాగమణి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ గణేష్ మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడుతూ ,మంచి పౌష్టికాహారం తీసుకోవాలని త్వరలోనే టీవీ రహిత క్షయ వ్యాధి రహిత భారతదేశ ం రావాలని కోరినారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య మాట్లాడుతూ రెడ్ క్రాస్ ద్వారా అందిస్తున్న ఈ సహాయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని క్షయ వ్యాధి రోగ్రస్తులు వ్యక్తిగత శుభ్రత మైంటైన్ చేయాలని బయట సంచరించే అప్పుడు మాస్క్ వాడాలని ఇతరులకు జబ్బు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు డి శ్రీనివాసరావ, సయ్యద్ కరిముల్లా పాల్గొన్నారు .ఎన్ టి ఈ పి ద్వారా లభించే ఉచిత ముందుల్ని తప్పకుండా క్రమం తప్పకుండా వాడుకోవాలని ఎస్ టి ఎస్ వెంకటేశ్వరరావు తెలియజేశారు.

# పౌర్ణమి సందర్బంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, మే 30 (మనసులో మాట)**

పౌర్ణమి సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆలయ అధికారులు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు ఏర్పాటు చేశారు . పౌర్ణమి గడియలను పురస్కరించుకొని ఆదివారం ఉదయం ఉదయం 5.30 కు ఘాట్ రోడ్ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం నుండి గిరి ప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి శీనా నాయక్ తెలియజేసారు. అర్జునుడు పశుపాస్త్రాఆస్త్రం కోసం ఇంద్రకీలాద్రిపై తపస్సు ఆచరించారని, అదేవిధంగా కార్యసిద్ధి కోసం మునులు ఋషులు తపస్సు ఆచరించారని ప్రతీతి

అలాంటి ఇంద్రకీలాద్రి పర్వతంపై సకల దేవతలు కొలువైవున్నారు అనీ ఇంద్రకీలాద్రి పర్వతం చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం వలన కోరిన కోరికలు తీరుతాయని ప్రతీతి. ఈ కార్యక్రమంలో భక్తులందరూ భక్తి శ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కార్యనిర్వాహణ అధికారి భక్తుల్ని కోరారు .








# మహిళల భద్రతే పోలీస్ శాఖ లక్ష్యం: ఎస్పీ ఉమామహేశ్వర్

**చీరాల రూరల్ మే 30: (మనసులో మాట)**

చీరాలలో నిర్వహించిన మహిళా భద్రత అవగాహన కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పాల్గొని మాట్లాడారు. మహిళలు, బాలికల భద్రత కోసం పోలీస్ శాఖ సమిష్టిగా పనిచేస్తోందని ఆయన తెలిపారు. మహిళల పట్ల అగౌరవంగా ప్రవర్తించడం, దాడులు చేయడం వంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు భద్రంగా ఉన్నప్పుడే కుటుంబం, సమాజం సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళల రక్షణ కోసం "ఆపరేషన్ దండయాన్" కార్యక్రమాన్ని ప్రారంభించామని, కోర్టు మానిటరింగ్ కమిటీతో పాటు పోలీస్ శాఖ సంయుక్తంగా నేరస్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లా ఏర్పడినప్పటి నుంచి మహిళా వేధింపుల కేసుల్లో నిందితులకు 10 నుంచి 20 సంవత్సరాల వరకు జైలు శిక్షలు పడేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈవ్ టీజింగ్, మహిళల వేధింపులు, సైబర్ నేరాలు, హెరాస్మెంట్, గంజాయి వంటి అంశాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ మహిళలకు గౌరవం, భద్రత కల్పించే విధంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా తెలుగు బాప్టిస్ట్ చర్చి మందిర ప్రతిష్ట మహోత్సవం

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ**

**నరసరావుపేట మే 30 (మనసులో మాట):::**



నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి నూతన ప్రార్ధనా మందిర ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు విశ్వాసులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన ప్రార్ధనా మందిరం సమాజంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తూ శాంతి సౌభ్రాతృత్వానికి కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రతి మతాన్ని గౌరవించడం, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేయడం తన ప్రాథమిక బాధ్యతగా భావిస్తున్నట్లు డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్పష్టం చేశారు. మత సామరస్యాన్ని కాపాడుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, స్థానిక చర్చి పెద్దలు, సంఘ కాపరులు, విశ్వాసులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోటప్పకొండలో ఆపరేషన్ క్లీన్ స్వీప్

- **కోటప్పకొండను "బ్లూ మూన్ పౌర్ణమి"కి స్వచ్ఛంగా సిద్ధం చేసిన ఎమ్మెల్యే చదలవాడ**

**నరసరావుపేట మే 30 (మనసులో మాట)::**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లాలోని నరసరావుపేట నియోజకవర్గంలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం కోటప్పకొండ వద్ద విస్తృత స్థాయిలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం (మే 31) బ్లూ మూన్ పౌర్ణమి సందర్భంగా కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసరాలను ముందుగానే శుభ్రపరచాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన ఈ డ్రైవ్‌లో కోటప్పకొండ ఘాట్ రోడ్డు నుంచి శివ కుటుంబం వరకు ప్రత్యేక సానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, నరసరావుపేట మున్సిపాలిటీ సిబ్బంది, కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ మనం ఆదివారం బ్లూ మూన్ అనే అరుదైన పౌర్ణమిని చూడనున్నాం. ఒకే నెలలో రెండో పౌర్ణమి అనేది చాలా విశేషం. ఈ పవిత్ర సందర్భంలో కోటప్పకొండను స్వచ్ఛంగా, పవిత్రంగా ఉంచడం మనందరి బాధ్యత. ఆపరేషన్ క్లీన్ స్వీప్ ద్వారా ఆలయ పరిసరాలను భక్తులు సౌకర్యంగా వస్తే పూజలు చేసుకోవడానికి అనువుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర లక్ష్యాన్ని సాధించడంతో పాటు, భక్తుల సౌకర్యాన్ని కూడా దృష్టిలో ఉంచి పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.




# మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక నిఘా

- విద్యాసం స్థలు, హాట్ స్పాట్‌ల్లో అవగాహన కార్యక్రమాలు మాదకద్రవ్య రహిత జిల్లా గా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం..
- మత్తు పదార్థాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.



**విజయవాడ, మే 30 (మనసులో-మాట ప్రతినిధి) :**

మాదక ద్రవ్యల మత్తుతో యువత విలువైన జీవితం చిత్తు కాకూడదని మాదకద్రవ్యల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యాసం స్థలు, హాట్ స్పాట్‌ల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లా గా తీర్చి దిద్దాలన్న లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు పిలుపునిచ్చారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకై ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్ నార్కో కోఆర్డినేషన్ సెంటర్ జిల్లా స్థాయి సమన్వయం సమావేశం శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి లక్ష్మీశ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో డ్రగ్స్‌పై దండయాత్ర విజయం, జిల్లాలో నిర్వహిస్తున్న విస్తృత అవగాహన కార్యక్రమాలు, ఈగల్ ఆపరేషన్స్, డీ అడిక్షన్ కేంద్రం సేవలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, హాట్‌స్పాట్స్ తనిఖీలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవించే వ్యక్తిని మాత్రమే కాకూండా వారికి సంబంధించిన మొత్తం కుటుంబంపై తీవ్రంగా ప్రభావాన్ని చూపుతుందన్నారు. డ్రగ్స్ సేవించడం వలన శరీరం మనస్సు సమాజిక జీవితం చిన్న భిన్నమవుతుందన్నారు. శరీరక ఆనారోగ్యంతో పాటు గుండె జబ్బులు కాలేయం, ఊపిరితిత్తుల సమస్యల బారిన పడి రోగనిరోధక శక్తి తగ్గడం ద్వారా ప్రాణాపాయస్థితికి చేరుకోవాల్సి వస్తుందన్నారు. మానసిక ఆందోళన జ్ఞాపకశక్తి తగ్గడం ఏకాగ్రత లోపించడం తదితర కారణాలతో డిప్రెషన్‌కి లోనై కుటుంబ కలహాలు ఆర్థిక ఇబ్బందులతో పాటు చట్టపరమైన చిక్కులను ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. ఈ క్రమంలో డ్రగ్స్ ఆనవాళ్లను సమూలంగా తొలగించే సంకల్పంతో ఈగల్, పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం తదితర సమన్వయ శాఖల భాగస్వామ్యంతో పెద్దఎత్తున నిర్వహించిన డ్రగ్స్‌పై దండయాత్ర విజయవంతమైందన్నారు. జిల్లాలోని గుర్తించిన సుమారు 150 హాట్‌స్పాట్‌ల్లో కీలకమైన ప్రాంతాల్లో రాత్రిపూట కూడా అత్యాధునిక నైట్ విజన్ డ్రోన్లతో నిఘా ఉంచాలని సూచించారు. మాదక ద్రవ్యాలపై పోరులో స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. 1972 టోల్‌ఫ్రీ నంబరు గురించి ప్రజలకు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరముందన్నారు. మాదకద్రవ్య సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ చేయిచేయి కలిపి అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈగల్ స్టాల్స్‌తో ప్రజాబాహుళ్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదక ద్రవ్యలను సమూలంగా నివారించేందుకు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సూచించారు. పోలీస్ కమీషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థతో పాటు సమాజాన్ని అస్తవ్యస్తం చేసే మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మాదక ద్రవ్యల సరఫరా వినియోగం చేసే వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని పటిష్టమైన పోలీస్ నిఘాను ఏర్పాటు చేసి ఆసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిని గురించి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యల నిర్మూలన వినూత్న కార్యక్రమాలను ఉద్యమంగా నిర్వహించి యువతలో అవగాహన కల్పిస్తున్నామని సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. హాట్‌స్పాట్ ప్రాంతాలతో పాటు రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లోనూ నిఘా పెంచాడంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ చెల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు నివారణపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పోలీస్ కమీషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు ఆవిష్కరించారు.

కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత, ఏ డి సి పి లలిత కుమారి, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి ఎం ఫణి దూర్జటి, డిఇవో చంద్రకళ. ఈగల్ అధికారులు ఎం.రవీంద్ర, సంక్షేమ శాఖ ముఖ్యకార్యనిర్వహణ అధికారి డా. కొల్లేటి రమేష్, హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు ఎం అనిల్ కుమార్, ప్రముఖ ఫిజియాలజిస్ట్ ఆకర్ష ఫౌండేషన్ సైకాలజిస్టులు డా. శంకర్‌రావు, నవజీవన్ బాల్ భవన్ ప్రతినిధి శేఖర్‌బాబు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కో ఆర్డినేటర్ ఆరవ రమేష్,వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# చిల్డ్రన్స్ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొలుసు పార్ధసారథి

**బాపట్ల మే 30 మనసులో మాట:**

బాపట్ల పట్టణం పేయింటర్స్ కాలనీలో 25 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్స్ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు కొలుసు పార్ధసారథి, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ తో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,రాష్ట్ర గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తాతా జయప్రకాష్ నారాయణ,ఆర్ .డి.ఓ. గ్లోరియా, బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, బాపట్ల మార్కెట్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి,మరియు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బాలికలు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

**వేమూరు మే 30 (మనసులో మాట):**

విద్య ద్వారా బాలికలు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. జంపని అంగన్వాడీ కేంద్రంలో కిశోరి వికాస కార్యక్రమంలో భాగంగా అమృతవాణి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కిశోరి బాలికలకు భవిష్యత్తు వృత్తి అవకాశాలపై అవగాహన సదస్సు జరిగింది.ఈ సమావేశంలో అమృతవాణి మాట్లాడుతూ వ్యక్తిగత మరియు సామాజిక ఎదుగుదలకు విద్య ప్రధానమైనది అన్నారు. సామాజిక మరియు ఆర్థిక అసమానతలు తగ్గించుట ద్వారా విమర్శ నాత్మకంగా ఆలోచించడానికి ప్రశ్నించడానికి మరియు ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి వారికి శక్తి నిచ్చే జ్ఞానం నైపుణ్యాలు మరియు విలువలతో వ్యక్తులను సన్నద్ధం చేస్తుందన్నారు. ప్రతి బాలిక తన విద్యను పూర్తి చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ప్రోత్సహించారు.

# ప్రత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు వేడుకలు

- పేదలకు బట్టల పంపిణీ, అన్నదానం

**చిలకలూరిపేటమే 30 మనసులో మాట**

మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు వేడుకలు పట్టణంలోని 11వ వార్డులో ఘనంగా నిర్వహించారు. వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బెజ్జం రవి ఆధ్వర్యంలో వేలూరు రోడ్డు నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 200 మంది పేదలకు బట్టల పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సేవా కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్, మాజీ మునిసిపల్ చైర్మన్ షేక్ రఫ్ఫాని, బేరింగ్ మౌలాలి, ముల్లా కరీముల్లా మరియు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బల్లెం సంచలన తెలుగు దిన పత్రిక

# ఏఎస్పీగా సలికినిడి భవ్య కిషోర్



**చిలకలూరిపేట రూరల్ మే 30 మనసులో మాట**

గతంలో కదిరి డీఎస్పీగా పని చేసిన ఎస్. భవ్య కిషోర్‌కు అడిషనల్ ఎస్పీగా పదోన్నతి లభించింది. ఆమె గ్రూప్1 2018 బ్యాచ్‌కు చెందిన అధికారి. విధుల్లో చూపిన ప్రతిభకు గాను ఈ పదోన్నతి దక్కినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఆమె మెటర్నిటీ సెలవులో ఉన్నారని వెల్లడించారు. సెలవులు ముగిసిన అనంతరం మంగళగిరి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆమె పదోన్నతి పట్ల పలనాడు జిల్లా చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి చెందిన పోలీస్ అధికారి ఎస్పీగా పదోన్నతి పొందటం వేలూరు గ్రామానికి గర్వకారణమని గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.



# జిందాల్ ప్లాంట్‌ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**యడ్లపాడుమే 30 (మనసులో మాట):**

మండలంలోని కొండవీడు గ్రామ పరిధిలో ఉన్న జిందాల్ వేస్ట్‌టుఎనర్జీ (వ్యర్థాల నుండి విద్యుత్ తయారీ) ప్లాంట్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో చెత్తను విద్యుత్‌గా మార్చే సాంకేతిక ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, కంట్రోల్ రూమ్‌లో అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. చాలా కాలంగా పేరుకుపోయిన వ్యర్థాల ప్రాసెసింగ్ విధానం, పర్యావరణ పరిరక్షణ చర్యలతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోయే మరిన్ని ప్లాంట్ల ప్రగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

జిందాల్ ప్లాంట్‌లో 'సైంటిఫిక్'గా గంజాయి ధ్వంసం: పవన్‌కు అధికారుల వెల్లడి జిందాల్ ప్లాంట్‌ను సందర్శించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అధికారులు పలు వివరాలు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని గతంలో సాధారణంగా తగులబెట్టే వారని, కానీ ఇప్పుడు పర్యావరణానికి హాని కలగకుండా కోర్టు ఆదేశాల ప్రకారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సమక్షంలో ఇక్కడే సైంటిఫిక్ పద్ధతిలో ధ్వంసం చేస్తున్నామని వివరించారు. ఇదే పద్ధతిలో ఇప్పటివరకు దాదాపు 40 టన్నుల నిషేధిత సిగరెట్లను కూడా కాల్చివేసినట్లు అధికారులు ఆయనకు తెలియజేశారు.

# ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడితే ఖబడ్దార్

- పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదు
- జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేటమే 30 (మనసులో మాట):**

జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌ను తెలంగాణా మేధావుల పేరుతో కొంతమంది విమర్శలకు పాల్పడుతున్నారని, ఆంధ్ర తెలంగాణా అంటూ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కోకన్వీనర్ పెంటేల బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రొఫెసర్ నాగేశ్వరర్ ఈ వివాదానికి తెరలేపారని, తానే ఈ వివాదం ముగిస్తున్నానంటూ చెప్పారు. కానీ తాజాగా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి, తెలంగాణలో పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా అసభ్యకరంగా తిట్టడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. జర్నలిస్టులైనా, అనలిస్టులైనా వాస్తవాలు మాట్లాడితే మేం ఖచ్చితంగా స్వాగతిస్తామని, అవాస్తవాలు మాట్లడి, లేనివి ఉన్నట్లు సృష్టించి, మా నాయకుడు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంలో తొంగి చూసి, నోరు పారేసుకుంటే గట్టిగా బదులిస్తామని, . ఎవరినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.నోటికొచ్చిన విమర్శలు చేస్తే సహించం



పవన్ కల్యాణ్‌పై కొంతమంది చేసిన అనుచిత వ్యాఖ్యలు, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలను బాలాజి తీవ్రంగా ఖండించారు. 12 సంవత్సరాల తర్వాత కూడా ప్రాంతీయ భేదాలు, ప్రజల సెంటిమెంట్ రెచ్చగొట్టడం దేనికి సంకేతం? ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే కానీ వ్యక్తిగత దూషణలు, ప్రాంతీయభావోద్వేగాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ఎలాంటి స్థానం లేదన్నారు. నోరు ఉందికదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని, . సమాచారం ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. మీ పబ్లిసిటీ కోసం మాట్లాడితే, నోటికొచ్చిన విమర్శలు చేస్తే సహించమని హెచ్చరించారు ప్రజా వేదికలపై మాట్లాడే ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు అనేవి అర్థవంతంగా, వాస్తవాల ఆధారంగా ఉండాలే తప్ప.. వ్యక్తిగత దూషణలకు, ప్రాంతీయ సెంటిమెంట్లను రెచ్చగొట్టేలా ఉండకూడదని పెంటేల బాలాజి స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడిన సదరు మేధావులు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో జనసేన శ్రేణుల నుండి గట్టి ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు.

# ఎండా, గాలుల దెబ్బకి చుక్కలు చూస్తున్న విద్యుత్ సిబ్బంది

**కారంపూడి, మే 30, ( పలనాడు జిల్లా) మనసులో మాట :-**

వేసవికాలం ఎండల వేడిమికి కరెంటు తీగలు బాగా సాగి లూజు ఏర్పడటంతో, ఎండలతోపాటు అతిగా వీస్తున్న గాలులకు వైర్లు కొట్టుకొని తరచుగా విద్యుత్ సరఫరాలో ఆటంకాలు రావడం వల్ల,మండలంలో సిబ్బంది కొరత ఉండటం వలన, ఉన్న సిబ్బంది లైన్ల మరమ్మత్తుల నిమిత్తం ఎండల్లో తిరుగుతూ విద్యుత్ సరఫరాను పునరుద్ధిస్తూ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనికి కారణం గతంలో 63, 100 కెవి ట్రాన్స్ఫార్మర్లు ఉండి లో టెన్షన్ ( యల్ టి ) లైన్లు వేసి బోరు బావులకు విద్యుత్ సరఫరా చేసేవారు. అయితే హెచ్ వి డి ఎస్ అనే పథకం ద్వారా మూడు బోరు బావులకు ఒక ట్రాన్స్ఫార్మర్ పెడుతూ, అప్పటివరకు బోరు బావులకు వచ్చే లో టెన్షన్ లైన్లను హై టెన్షన్ 11కె వి లైన్లుగా మార్చడం వలన ప్రతి గ్రామంలోనూ సుమారు 10 నుండి 20 కిలోమీటర్ల వరకు 11 కె.వి లైన్ గా మార్చడం జరిగినది. ఆ ట్రాన్స్ఫార్మర్ పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ అప్పుడు ఉన్న అధికారులతో కుమ్మక్కై ఎల్టి లైన్ లూజులు లాగకుండా తమ పబ్బం గడుపుకొని,తమ బిల్లులను తాము వసూలు చేసుకుని ఇక్కడ నుండి జారుకుని వెళ్ళిపోయారని తీవ్ర విమర్శలు ఉన్నాయి. అప్పుడు వారు చేసిన తప్పులను,ఆ బాధలను విద్యుత్ సిబ్బంది ఎదుర్కొంటూ ,నానా విధాలైన కష్ట నష్టాలను ఓర్చుకుంటూ విద్యుత్ వినియోగదారులకు తమ శాయశక్తుల విద్యుత్ సరఫరాను అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని కారంపూడి మండల విద్యుత్ సిబ్బంది తమ గోడును తమ అధికారుల వద్ద వెళ్లబుచ్చుకుంటున్నారు. అధికారులు సైతం హెచ్ వి డి ఎస్ ట్రాన్స్ఫార్మర్లు పెట్టిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే సమయంలో లైన్లను అప్పటి మండల అధికారులు పరిశీలించి వారి చేత పనులను సక్రమంగా చేపించి ఉన్న యెడల, ఈరోజు విద్యుత్ వినియోగదారులకు మరియు విద్యుత్ సిబ్బందికి ఈ కష్టాలు ఉండేవి కాదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. మరీ ముఖ్యంగా సిబ్బంది కొరతతో అల్లాడిపోతూ కూడా ఉన్న సిబ్బంది తమ శాయశక్తుల శ్రమిస్తున్న కానీ రెవెన్యూ వసూళ్లు పెంచమని ఒత్తిడి పెంచటం సమంజసంగా లేదని మండల ప్రజలు అంటున్నారు. విద్యుత్ రెవెన్యూ వసూళ్లను తప్పనిసరిగా చేయాలి కానీ ప్రస్తుతం ఎండా, గాలుల వలన కరెంటు తీగలు సాగిపోయి లూజ్ అయ్యి గాలికి కొట్టుకుంటూ ,సబ్ స్టేషన్ లో బ్రేకర్లు ట్రిప్ అవుతూ, బ్రేక్డౌన్స్ అవటం వలన ప్రతిసారి ఛార్జ్ చేస్తూండటంతో బ్రేకర్లు పాడవుతున్నాయని అధికారులు మందలిస్తున్నారని ఉపకేంద్రంలోని సిబ్బంది తమ బాధలు తాము వెళ్లబుచ్చుకుంటున్నారు. అయితే ఇంత జరుగుతున్న కొంతమంది సిబ్బంది తమకేమీ పట్టదన్నట్లు తామేదో దైవంశ సంభూతులనున్నట్లుగా విధుల నిర్వహణలో అలసత్వం, అశ్రద్ధ, తాము చేయవలసిన పనిభారాన్ని ప్రైవేటు వర్కర్లపై మోపి,వారు మాత్రం తాము క్రియేట్ చేసుకున్న గ్రూపుల్లో మెసేజ్లు పెడతానికి మాత్రమే పరిమితమయ్యారని మండల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వారు విధులను సరిగా నిర్వర్తించనందునే ఎండలను సైతం లెక్కచేయక కారంపూడి మండల విద్యుత్ అధికారి తానే స్వయంగా లైన్లో తిరుగుతూ విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూసేందుకు ప్రయత్నం చేస్తున్నారని పట్టణ ప్రజలు ఆ అధికారిపై జాలి చూపిస్తున్నారు. మరోపక్క తమ సిబ్బందితో సరిగా పనిచేయించలేనందున విమర్శలను కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని మండల ప్రజలు అంటున్నారు. ఇది ఇలా ఉండగా కొంతమంది విద్యుత్ సిబ్బంది విద్యుత్ ఉపకేంద్రంలో విధులను నిర్వర్తిస్తున్న శాశ్వత సిబ్బంది మాత్రం షిఫ్ట్ డ్యూటీలు మాత్రమే చేస్తూ రెవెన్యూ వసూళ్లకు గాని బ్రేక్డౌన్ ఆపరేషన్స్ కి కానీ రాకుండా దూరంగా ఉండటం పై కూడా కారంపూడి పట్టణ ప్రజలు విమర్శలు చేస్తున్నారు. శాశ్వత సిబ్బందిని వదిలిపెట్టి కేవలం 15 వేల రూపాయలు తీసుకుంటూ, శాశ్వత సిబ్బందితోపాటు షిఫ్ట్ డ్యూటీలు చేసే కాంట్రాక్ట్ ఉద్యోగులను మాత్రం నానా విధాలైన పనులకు వినియోగించుకుంటున్నారని, ఒకవేళ ఎవరైనా రాని ఎడల వారిపై కొంతమంది సిబ్బంది,అధికారులు తమ ప్రతాపం చూపిస్తున్నారని కాంట్రాక్ట్ షిఫ్ట్ ఆపరేటర్లు వాపోతున్నారు. లక్షలాది రూపాయలు జీతాలుగా తీసుకునే షిఫ్ట్ డ్యూటీలు చేస్తున్న శాశ్వత సిబ్బందిని మండల, సబ్ డివిజన్ స్థాయి అధికారులు ఎందుకు వినియోగించుకోలేకపోతున్నారని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అది కాకుండా ప్రస్తుతం పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సిబ్బంది కష్టాలను తొలగించాలంటే ప్రస్తుతం ఎండలకు వైర్లు బాగా సాగి లూజులు వచ్చినందున, ఇప్పుడు మొత్తం ఒకసారి రీ స్టింగ్ చేపించిన ఎడల ఇంకా ఎప్పటికీ వైర్లు లూజు రాకుండా, ఫీల్డ్ సిబ్బంది ఇబ్బందులను తొలగించిన వారు అవుతారని, వారు ముఖ్యంగా బ్రేక్డౌన్స్ అనే సమస్య లేకపోతే విద్యుత్ రెవెన్యూ పై దృష్టి సారించి ఈసారి సి పి డి సి ఎల్ పరిధిలో 125 పర్సెంట్ రెవెన్యూ వసూళ్లు చేసి మరోసారి వారి సత్తాను చాటుకునే విధంగా ఉన్నతాధికారులు అవకాశం ఇచ్చినట్లుగా ఉంటుందని మండల ప్రజలు సూచనలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పైన తెలిపిన సమస్యల పై చర్యలు తీసుకొని ఇటు వినియోగదారులకు అటు విద్యుత్ సిబ్బందికి ఇబ్బందులు లేకుండా చేయవలసిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.







# పుతుంబాక వెంకటపతికి ఘన నివాళులు

**సత్తెనపల్లి మే 30 (మనసులో మాట)**

సత్తెనపల్లి పట్టణంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సత్తెనపల్లి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కామ్రేడ్ పుతుంబాక వెంకటపతి 33వ వర్ధంతి సభలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వెంకటపతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి,అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా ప్రజాతంత్ర పని విధానంతో సిపిఎం శాసన సభ్యులుగా పని చేశారని,. ఈ సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి డి విమల అధ్యక్షత వహించారు. దేశ ప్రధాని మోడీ మొదలుకొని ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు,వార్డు కౌన్సిలర్ల వరకు అవినీతి,అధికార దుర్వినియోగానికి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ, ప్రతిపక్షాలపై దాడులకు దిగుతున్నారని అన్నారు.ఈ ధోరణి ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో పుతుంబాక వెంకటపతిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వెంకటపతి ఊటుకూరు గ్రామ సర్పంచ్ గా పనిచేసినా, ఫిరంగిపురం సమితి ప్రెసిడెంట్ గా పనిచేసినా,సత్తెనపల్లి శాసనసభ్యులుగా పనిచేసినా ఎక్కడ అవినీతికి,అధికార దుర్వినియోగానికి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డ పరిస్థితులు కాన రాలేదని అన్నారు. ఆయన నిరంతరం అధికారులతో ,ప్రజలతో మమేకమై ప్రజాతంత్ర పని విధానంతో పని చేశారని అన్నారు. కమ్యూనిస్టులే ప్రజా ప్రతినిధులు అయితే ఎలా పనిచేస్తారు ఆయన చేసి చూపించారని అన్నారు. ఈ సభలో సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటపతి యువకుడిగా ఉన్నప్పుడే కామ్రేడ్ ఆమంచి నరసింహారావు తో కలిసి కమ్యూనిస్టు ఉద్యమంలో పని చేశారని అన్నారు.వెంకటపతి ప్రజాతంత్ర పని విధానంతో,స్వయంకృషితో ప్రజానాయకుడిగా ఎదిగారని అన్నారు. స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం బెల్లంకొండ మండలంలో పేదలు సాగు చేసుకుంటున్న పంచాయతీ ఫారెస్ట్ భూములను రిజర్వ్ ఫారెస్ట్ భూములలో కలపాలని కుట్ర చేస్తుంది. ఇది గమనించిన వెంకటపతి సత్తెనపల్లి నుండి బెల్లంకొండ ప్రాంతానికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అక్కడి ప్రజలకు వివరించి ప్రజలను చైతన్య పరిసి ఉద్యమం చేపట్టాడని అన్నారు. పోలీసుల హెచ్చరికలను సైతం లెక్కచేయకుండా అక్కడే ప్రజలందరితో కలిసి పంచాయతీ ఫారెస్ట్ భూములను ఆక్రమించుకొన్నారు. ఈ నేపథ్యంలో వెంకటపతి పై ఎన్ని కేసులు పెట్టినప్పటికీ వెనకడుగు వేయకుండా ఆ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చేవరకు పోరాడి సాధించారని అన్నారు. ప్రజాతంత్ర పని విధానం అంటే ఏమిటో వెంకటపతి ఈ పోరాటం ద్వారా చేసి చూపించారని అన్నారు. కామ్రేడ్ వెంకటపతి చదువుకున్నది నాలుగో తరగతి అయినప్పటికీ స్వయంకృషితో ఇంగ్లీష్ నేర్చుకొని హిందూ పేపర్ చదవడం ద్వారా అంతర్జాతీయ రాజకీయ విషయాలను తెలుసుకున్నారని అన్నారు కమ్యూనిస్టు పార్టీ సభ్యులందరూ పార్టీ లక్ష్యాలను సాధించాలంటే వెంకటపతిని ఆదర్శంగా తీసుకొని ప్రజాతంత్ర పని విధానంతో పని చేయడం ద్వారా సాధించగలమని అన్నారు. ఈ సభలో సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అనుముల లక్ష్మీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎం కార్యకర్తలు కమ్యూనిస్టు ప్రమాణాలను పాటిస్తూ, క్రమశిక్షణతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ముందుగా స్థానిక సిపిఎం కార్యాలయం నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న వెంకటపతి స్తూపం వద్దకు చేరుకొని వెంకటపతి స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య, సిపిఎం మండల కార్యదర్శి పి మహేష్, డి పుల్లారావు, ఈ లింగయ్య, జీ ఉమాశ్రీ, జి రజిని,జి బాలకృష్ణ, ఎం జ్యోతి, పి ప్రభాకర్, ఈ అరుణ, కే దుర్గారావు ,సీనియర్ నాయకులు కూరపాటి శంకరరావు, జి సుసులోవ్,డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి పై అంతస్తువార్డు నుంచి దూకి రోగి ఆత్మహత్య..!

**గుంటూరు మే 30 (మనసులో మాట )**



GGH లోఆసుపత్రి కిడ్నీవార్డు పైనుంచి దూకి పశ్చిమగోదావరి జిల్లాకు చెందినవ్యక్తి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. కాలకృత్యాల కోసం బాత్రూంలోకి వెళ్లిన ఆయన కిటికీ నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన పరిసర ప్రాంత సిబ్బంది,రోగి బంధువులు వైద్యులకు,స్థానిక ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ప్రదేశానికి చేరుకొని దర్యాప్తు ఆరంభించారు.పశ్చిమగోదావరి జిల్లా ఉండి గ్రామానికి చెందిన చెన్నం శెట్టి శ్రీనివాస్ అనే 50 ఏళ్ల వ్యక్తి కిడ్నీ సమస్యతో ఈనెల 23న గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్సకు చేరారు. చికిత్స పొందుతూ శనివారం ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. గతంలోనే భార్య మృతి చెందారు. శ్రీనివాస్ ఆత్మహత్యకు గల కారణాలను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కిడ్నీ వార్డులో ఆత్మహత్యా ఘటన పరిసర ప్రాంత వార్డుల్లోని రోగుల్లోను, సిబ్బందిలోను కలకలం రేపింది.

## ఆహ్లాదకరంగా ఎన్టీఆర్ స్టేడియం రూపకల్పన

**గుంటూరు మే 30 (మనసులో మాట)**



ఎన్.టి.ఆర్ స్టేడియాన్ని అధునాతన ప్రమాణాలతో, ఆహ్లాదకరంగా ఉండేలా గ్రీనరి అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ తెలిపారు. శనివారం నగర పాలక సంస్థలోని కమిషనర్ ఛాంబర్ నందు ఎన్.టి.ఆర్ స్టేడియం పాలకవర్గం మరియు ఆకాష్ ఆర్కిటెక్ ప్రతినిధులతో, జియంసి అధికారులతో ఎన్.టి.ఆర్ స్టేడియం అభివృద్ధి పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సమావేశం నందు తొలుత స్టేడియంలో మహిళలకు, పురుషులకు వేరుగా వేరుగా జిమ్ లను అభివృద్ధి చేయడానికి ఆకాష్ ఆర్కిటెక్ సంస్థ ప్రతినిధులు తయారు చేసిన ప్రతిపాదనలు మరియు డిజైన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో ఎన్.టి.ఆర్ స్టేడియానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, అటువంటి స్టేడియాన్ని ప్రజల సౌకర్యార్ధం అంతర్జాతీయ ప్రమాణాలతో, ఆహ్లాదకరంగా ఉండేలా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దానికి కోసం ప్రత్యేకంగా కన్సల్టెంట్ల ద్వారా ప్రతిపాదనలు తయారు చేయిస్తున్నామన్నారు. సదరు కన్సల్టెంట్లు స్టేడియంలోని జిమ్ లను స్త్రీ, పురుషులకు ప్రత్యేకంగా అత్యాధునిక పరికరాలతో అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారని తెలిపారు. సదరు జిమ్ లలో ఆధునిక వెయిట్ లిఫ్టింగ్ పరికరాలు, ట్రేడ్ మిల్స్, స్టీం బాత్ మరియు ఇతర పరికరాలు ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. అంతేకాక ఎన్.టి.ఆర్ స్టేడియంలోని వాకింగ్ ట్రాక్, టెన్నిస్, వాలీ బాల్ కోర్ట్ లలో సమస్యలేమైనా ఉంటె వాటికి కూడా పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయిస్తామన్నారు. అదేవిధంగా వాకింగ్ చేయుటకు స్టేడియానికి వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా గ్రీనరి అభివృద్ధి చేయాలని, దానికి అవసరమైన మొక్కలను నాటాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇంకా స్టేడియంలో అసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సదరు సమావేశం ఎన్.టి.ఆర్ స్టేడియం సెక్రటరీ వజ్జా రామాక్రిష్ణ, కమిటీ మెంబర్లు, ఆకాష్ ఆర్కిటెక్ సూరజ్ వారి ప్రతినిధులు, నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# అవినీతి తిమింగలం బొల్లా బ్రహ్మనాయుడు

- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
- విలేకరులతో మాట్లాడుతున్న జివి ఆంజనేయులు

**సింగరచెరువులో నీటిని పరిశీలిస్తు-న్న జివి**

వినుకొండ,మే 30,(మనసులో మాట) పట్టణంలోని ప్రధాన తాగునీటి నిల్వ కేంద్రమైన సింగరచెరువును ప్రభుత్వ చీఫ్ విప్ జివి శనివారం సందర్శించారు. పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా సాగర్ జలాలతో ఈ చెరువును వెంటనే నింపాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం వినుకొండ పట్టణం శివారు చెక్ వాగు వద్ద నిర్మాణంలో ఉన్న మురుగునీటి శుద్ధి ప్లాంట్ ఎస్ టి పి యూనిట్ పనులను పరిశీలించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
బొల్లా బ్రహ్మనాయుడు ఒక అవినీతి తిమింగలమని, జోసెఫ్ ఫీల్డ్ అనే దళితుని భూములను కూడా వినుకొండలో కబ్జా చేశారని మండిపడ్డారు, ఈ రాష్ట్రంలో అవినీతి చాలక పక్క రాష్ట్రాల్లో ప్రభుత్వ భూములను కాజేసేందుకు తప్పుడు జీవోలు సృష్టించి భూ కబ్జాలకు పాల్పడటం సిగ్గు చేటని విమర్శించారు. తెలంగాణలో రూ. 1500 కోట్ల విలువైన భూములను కేవలం రూ. 35 కోట్లకు దోచుకోవాలని ప్రయత్నించడం వినుకొండ ప్రాంతానికి బాధాకరమన్నారు. "ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా" అన్నట్లు జగన్ అవినీతి చేస్తుంటే, వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కూడా అవినీతి, భూ కబ్జాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ రాష్ట్రాన్ని దోచుకొని, రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని తీవ్ర ఆర్థిక కష్టాల్లోకి నెట్టేశారని విమర్శించారు.
వినుకొండలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాల పేరుతో బొల్లా బ్రహ్మనాయుడు తన సొంత భూములను ప్రభుత్వానికి విక్రయించి రూ. 18 కోట్లు సంపాదించారని ఘాటుగా స్పందించారు. పేదలకు నివాసయోగ్యం కాని, నిరుపయోగమైన భూములు ఇచ్చి పేద, బడుగు, బలహీన వర్గాలకు బొల్లా అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ఇలాంటి వాళ్ళు రాజకీయాల్లో ఉండే అవకాశం లేదని, రాజకీయాల నుంచి తక్షణమే బొల్లాను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ హయాంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని జీవీ ఆంజనేయులు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా వినుకొండలో రూ. 18.47 కోట్లతో రెండు ఎస్ టి పి ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా మురుగునీటి శుద్ధి ఎంతో దోహదపడుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన టిడ్కో ఇళ్ళు, ఎస్ టి పి యూనిట్లు, ఇతర పథకాలు పట్టించుకోలేదని, దీంతో కేంద్రం నుండి రావలసిన 80 శాతం నిధులు వెనక్కిపోగా, కేటాయించవలసిన 20 శాతం నిధులు కూడా వైసీపీ ప్రభుత్వం కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకోలేక చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. వినుకొండ పట్టణంలోని కారంపూడి రోడ్డులో నూతనంగా రూ. 2 కోట్ల వ్యయంతో అమృత్ పథకం కింద వెట్ అండ్ డ్రై యూనిట్‌ను తెస్తున్నామన్నారు. వినుకొండ పట్టణంలో రూ. 240 కోట్ల రూపాయల నిధులతో అమృత్ 2.0 పనులు శరవేగంగా జరుగుతున్నాయని, రెండేళ్ళలో పనులు పూర్తి చేసి ప్రతి రోజూ ప్రజలకు తాగునీటిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అమరావతి నిర్మాణం, పోలవరం నిర్మాణం వేగంగా చేపట్టడమే కాకుండా వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాట పట్టించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని, వైసీపీ ఎప్పటికీ అధికారంలోకి రాకుండా ప్రజలు జాగ్రత్తపడాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మల్లికార్జునరావు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ భరోసా...

- రూ. 5 లక్షల బీమా చెక్కులు అందజేసిన జీవీ ఆంజనేయులు

**వినుకొండ,మే30 ,(మనసులో మాట)**



మండలం పిట్టంబండ గ్రామానికి చెందిన జిర్రా తిరుపాల్ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ ప్రమాద బీమా కింద ఐదు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చెక్కును ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తల సంక్షేమానికి, వారి కుటుంబాల భద్రతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తను తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తామని, ఇలాంటి కష్టసమయాల్లో వారిని ఆదుకోవడమే కాకుండా భవిష్యత్తులోనూ అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అన్న నందమూరి తారక రామారావు గారి ఆశయ సాధన దిశగా పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, ప్రతి కార్యకర్త సంక్షేమానికి పెద్దపీట వేసినప్పుడే పార్టీ ఆశయం నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలకు ధీమా కల్పించేలా ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టి, నిరంతరం వారి భద్రత గురించి ఆలోచించే ఘనత పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌కే దక్కుతుందని కొనియాడారు ఈ మొత్తాన్ని బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, కష్ట కాలంలో ధైర్యంగా ఉండాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు పాల్గొన్నారు.

# జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా డా. సుందరాచారి కి అదనపు బాధ్యతలు

**గుంటూరు మే 30 మనసులో మాట**



ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్‌గా సేవలందిస్తున్న డా. ఎస్.ఎస్.వి. రమణ శనివారంపదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ నేపథ్యంలో, వైద్య విద్యా సంచాలకుల కార్యాలయం (డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్), గుంటూరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెంట్ పూర్తి అదనపు బాధ్యతలను, ప్రస్తుతం గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న డా. ఎన్.వి.వి. సుందరాచారికి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.
గుంటూరు వైద్య కళాశాలలో డా. సుందరాచారి నాయకత్వంలో గత కొంతకాలంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు విశేష గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, ఆధునిక సాంకేతిక వనరుల కల్పన, ప్రజా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు వంటి అనేక కార్యక్రమాలు ఆయన హయాంలో విజయవంతంగా అమలయ్యాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో కూడా ఇదే తరహా అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని పలువురు వైద్యులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా. సుందరాచారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో జీజీహెచ్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# పేట పోక్సో కేసులో నిందితుడికి 3 ఏళ్ల శిక్ష

- విశాఖ స్పెషల్ హోమ్‌కు తరలింపు

**చిలకలూరిపేట రూరల్ మే30 మనసులో మాట**

చిలకలూరిపేట 2022లో పేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక ఐదేళ్ల బాలికపై పోక్సో కేసులో నిందితుడికి కోర్టు మూడు సంవత్సరాల శిక్ష విధించింది. ఈ శిక్షా కాలాన్ని అనుభవించేందుకు నిందితుడిని విశాఖపట్నంలోని స్పెషల్ హోమ్‌కు పంపాలని గుంటూరు జువైనల్ జస్టిస్ బోర్డు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి శోభారాణి ఉత్తర్వులు జారీ చేశారు. చిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన ఓ మహిళ తన 5 ఏళ్ల కుమార్తెను అమ్మమ్మ వద్ద వదిలి వెళ్లిన సమయంలో ఈ ఘోరం జరిగింది. బాలిక రోడ్డుపై ఆడుకుంటుండగా, నిందితుడు ఆమెను పక్కనే ఉన్న నిర్మాణంలో ఉన్న ఇంట్లోకి తీసుకెళ్లి వేధించాడు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి రూరల్ ఎస్సై వి. బాలకృష్ణ కేసు నమోదు చేయగా, నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు. రవిచంద్ర దర్యాప్తు పూర్తి చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు. పోలీస్ అధికారులకు ఎస్పీ అభినందనలు పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ ఆదేశాల మేరకు అమలువుతున్న "ట్రైల్ కేసుల ప్రత్యేక పర్యవేక్షణ" ఈ కేసులో సత్ఫలితాలను ఇచ్చింది. నరసరావుపేట డీఎస్పీ ఎం. హనుమంతరావు పర్యవేక్షణలో, చిలకలూరి రూరల్ సీఐ బి. సుబ్బనాయుడు బృందం కోర్టులో సరైన సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.ఎస్.ఎస్. సుకుమార్ కేసు నిరూపణలో కీలక పాత్ర పోషించారు. నిందితుడికి శిక్ష పడేలా శ్రమించిన పోలీస్ అధికారులు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని ఎస్పీ కృష్ణారావు ప్రత్యేకంగా అభినందించారు.



## గ్రామపంచాయతీ తరుపున సైడ్ కాలువల పూడికతీత

**నాదెండ్ల మే 30 మనసులోమాట**

పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం సంక్రాంతి పాడు గ్రామంలో సైడ్ కాలువల పూడిక తీత గ్రామ పంచాయతీ తరపున గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సాంబశివరావు గ్రామంలో ఉన్న అన్ని బజార్లలో కాలువల్లో పూడి క పోయిన మట్టిని, గ్రామ గుమస్తా అయినటువంటి కట్టిబోయన వెంకటసుబ్బయ్య ద్వారా, విలేజ్ లో ఉన్న అన్ని బజార్లు అన్ని ఏరియాలలో సైడ్ కాలువలు పూడిక తీత కూలీలను పక్క గ్రామాల నుండి తెప్పించి గ్రామంలో ఉన్న చెత్తాచెదారం, పూడిపోయిన మట్టి శానిటేషన్ వర్కర్స్ ను పిలిపించి వారి ద్వారా సైడ్ కాలవలు మరమ్మత్తులు చేపట్టారు. పంచాయతీ అనుమతి తో గ్రామంలో ఏ ప్రాబ్లమ్స్ ఉన్నా త్వరగా స్పందించి గ్రామ ప్రజలకు వారి యొక్క సమస్యలను సత్వరమే పరిస్థితి ఉంచవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

## 33%మహిళా రిజర్వేషన్స్ ప్రకటించటం హర్షనీయం

- జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు



**చిలకలూరిపేట మే 30 (మనసులో మాట):**

33% మహిళా రిజర్వేషన్లు సామాజిక విప్లవం అని మహిళా సాధికారతకు నేటి ప్రభుత్వం కట్టుబడి ఉందని పార్టీ పదవులలో 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామన్న చారిత్రాత్మక నిర్ణయం మంత్రి నారా లోకేష్ తీసుకోవడం హర్షనీయమని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు తెలిపారు.

మాటలకు పరిమితం కాకుండా ఆచరణలో చూపించే సంస్కరణ అని అన్నారు. 30 సంవత్సరాల పాటు కేంద్ర పాలకులు మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ఉపకోట తేల్చ లేదని గుర్తు చేశారు

ఆనాటి ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు మహిళలకు పురుషులతో సమానంగా ఆస్తి హక్కు కల్పించాలని నేడు సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్ మహిళా రిజర్వేషన్లు ప్రకటించటం దేశానికి ఆదర్శం గా నిలిచారని అన్నారు.

టిడిపి ప్రభుత్వం మహిళలకు డ్వాక్రా రుణాలు ద్వారా ఆర్థిక స్థితిని బలోపేతం చేయటం, వంటగ్యాస్ సబ్సిడీలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము, మహిళా శక్తిని వారి అపారమైన శ్రమను గుర్తించి రాజకీయాలలో సముచిత స్థానం కల్పించడం నేటి ప్రభుత్వానికే సాధ్యమైందని నరసింహారావు అన్నారు.

# గ్రీన్ గుంటూరుకు ప్రణాళికలు సిద్ధం చేయండి

**గుంటూరు మే 30 (మనసులో మాట)**



రానున్న వర్షాకాలంలో గుంటూరు నగరంలో గ్రీనరి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. శనివారం నగర పాలక సంస్థలోని ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ నందు రానున్న వర్షాకాలంలో గ్రీనరి అభివృద్ధి మరియు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై వివిధ విభాగాధిపతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రానున్న వర్షాకాలంలో గుంటూరు నగరంలో గ్రీనరీని అభివృద్ధి చేయడానికి పార్కులు మరియు సెంట్రల్ డివైడర్లలో మొక్కలను విరివిగా నాటాలని, పార్కులలో ఉన్న సిబ్బంది అందరికి విధులు కేటాయించాలని ఆదేశించారు. అలాగే అత్యవసర సమయాల్లో భారీ గాలులతో వర్షాలు కురిసే సమయాల్లో భారీ వృక్షాలు పడిపోయే సమయాల్లో నగర పాలక సంస్థ అధికారులు, అటవీశాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన సామగ్రిని బుధవారం నాటికి సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతేకాక నగరంలో కూలడానికి సిద్ధంగా ఉన్న శిధిలమైన వృక్షాలను గుర్తించడానికి అటవీ శాఖ మరియు నాగార్జున యునివర్సిటీ బోటనీ విభాగం అధ్యాపకుల సహకారం కోసం వారికి లేఖలు పంపాలన్నారు. అంతేకాక పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు సిబ్బంది నగరంలో శిధిలావస్తలో ఉన్న భవనాల జాబితాలను సిద్ధం చేసి, సదరు భవనాలను ఖాళీ చేయుటకు యజమానులకు నోటీసులను అందజేయాలన్నారు. అలాగే నగరంలో ఉన్నహోర్డింగ్స్ పై ద్రుష్టి సారించి, హోర్డింగ్స్ యెక్క స్ట్రక్చరల్ స్టేబిలిటి సర్టిఫికేట్లను సచివాలయాల వారీగా కార్యదర్శులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో బహులంతస్తుల భవన నిర్మాణాలు జరిగే సమయాల్లో పిల్లర్లు నిర్మించడానికి గుంటలు తీసే సమయాల్లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, ఆస్తి నష్టం మరియు ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సదరు సమావేశంలో డిప్యూటి కమిషనర్ సి.హెచ్ శ్రీనివాస్, యస్.ఈ జి. వెంకటేశ్వర రావు, డి.సి.పి సూరజ్ కుమార్, ఏ.డి.హెచ్ శాంతి, ఈ.ఈ వేణు, డి.ఈ.ఈ, ఏ.ఈ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**చిలకలూరిపేటరూరల్ మే 30 మనసులో మాట**




మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో నియోజకవర్గంలోని బొప్పూడి, గోపాలవారిపాలెం, కట్టుబడివారిపాలెం, కావూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ.2,86,342 విలువైన చెక్కులను చిలకలూరిపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ జవ్వాజి మదన్ చేతుల మీదుగా ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతోందన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు ఈ నిధి ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధిని మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నారని, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బడుగు జాకబ్ రాజు, కోక్లస్టర్ గద్దె పున్నయ్య చౌదరి, చెన్నంశెట్టి సాంబశివరావు, సాగర్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి భ్రష్టు పట్టించిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత లోకేష్ దే

**గుంటూరు మే 30 (మనసులో మాట)**



గత వైసిపి ప్రభుత్వ హాయంలో విద్యావ్యవస్థ భ్రష్టు పట్టిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. సంగడిగుంట ఎల్ ఆర్ నగర్ లోని దేవర సాయి కృష్ణ కల్యాణ మండపంలో ప్రతిభ పురస్కారాలు మంత్రి సవిత పంపిణీ చేశారు. సమావేశంలో కురుబ, కురుమ సామాజిక వర్గీయులు, తో పాటు అధ్యక్షులు మర్రి టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన 104 మంది కురబ, కురమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, నగదు, టెన్త్, ఇంటర్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన కురుబ, కురమ, కురవ విద్యార్థులకు పురస్కారాలు అందజేయడం అభినందనీయం అని మంత్రి సవిత అన్నారు. విద్యలో రాణిస్తున్న విద్యార్థులను సత్కరించడం ద్వారి వారికి మరింత ప్రోత్సాహం లభించినట్లు అవుతుంది...కూటమి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యమిస్తోంది.. ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ ... ఏపీ విద్యా వ్యవస్థను అత్యున్నత స్థానాలకు తీసుకెళుతున్నారుగత పాలనలో భ్రష్టుపట్టిన విద్యా వ్యవస్థను గాడిన పెడుతున్న మంత్రి లోకేశ్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు ముందు వందరోజుల ప్రణాళికలు అమలు చేసి, అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో మంత్రి లోకేశ్ ముందు చూపు ఉంది... తల్లికి వందనం, విద్యా మిత్ర కిట్లు, సన్నబియ్యంతో భోజనం, నాణ్యమైన విద్య... ప్రభుత్వ విద్యా సంస్థల్లో అందుతున్నాయి... బీసీ గురుకులాలు, బీసీ హాస్టళ్లలో ఆహార, ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నాం ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం బీసీ గురుకులాలు, బీసీ హాస్టళ్లలో నిరంతర విద్యుత్ కు ఇన్వర్టర్లు అమర్చుతున్నాంక్రీడలకు ప్రోత్సహించేలా బీసీ గురుకులాల్లో స్పోర్ట్స్ కిట్లు అందజేయబోతున్నాం కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను తీర్చిదిద్దుతున్నాం విద్యార్థులు ఇక్కడితో ఆగిపోకూడదు... ఇక్కడి నుంచి అసలు జీవితం ప్రారంభమవుతుంది...టార్గెట్ లు పెట్టుకుని... ఆ లక్ష్యాలకు చేరాలి... తల్లిదండ్రులు, సమాజం గర్వించేలా ఉన్నత స్థానాలకు చేరాలి...మా తండ్రి మీద ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ ట్రస్టు ద్వారా పేద విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నాంవద్యతోనే కురుబ సామాజిక వర్గీయులు ఉన్నత స్థానాలు అధిరోహించగలరు అని సవిత

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా నినాదం.. సంచలన తెలుగు దిన పత్రిక

# నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

- "ఆకర్షణల ముసుగును తొలగిద్దాం" అంటూ ముందుకొచ్చిన
- ప్రపంచ ఆరోగ్య సంస్థ.

**సత్తెనపల్లి మే 30 (మనసులో మాట)**



యువతను లక్ష్యంగా చేసుకుంటున్న వ్యసన మాయాజాలం పొగాకును తరిమికొట్టేందుకు పొగాకు వ్యతిరేక దినోత్సవం రోజున "ఆకర్షణల ముసుగును తొలగిద్దాం" అనే ఈ ఏడాది ఇతివృత్తం తీసుకొని మానవ మనుగడకు, ప్రజారోగ్యానికి పెద్ద ముప్పుగా మారిన పొగాకు మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రపంచం ఆరోగ్య సంస్థ మరోసారి సిద్ధమైంది. ప్రతి సంవత్సరం మే 31వ తేదీని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం'గా పాటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలు, ప్రాణాంతక వ్యాధులపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో చైతన్యం తీసుకురావడానికి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు చేపట్టనున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఏడాది "ఆకర్షణల ముసుగును తొలగిద్దాం - నికోటిన్, పొగాకు వ్యసనాన్ని తిప్పికొడదాం ప్రకటించింది. ఫ్లేవర్డ్ ఇసిగరెట్లు, నికోటిన్ పౌచ్‌లు, ఆకర్షణీయమైన ప్యాకేజింగ్స్ ద్వారా కొత్త తరాన్ని, ముఖ్యంగా విద్యార్థులను, యువతను పొగాకు కంపెనీలు ఎలా బురిడీ కొట్టిస్తున్నాయో ఈ ప్రచారం ద్వారా బట్టబయలు చేయనున్నారు. విస్తరిస్తున్న క్యాన్సర్ రక్కసి గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏటా 80 లక్షల మందికి పైగా పొగాకు వల్ల మరణిస్తున్నారు. ఇందులో కేవలం ధూమపానం చేసేవారే కాక, పక్కవారు వదిలిన పొగను పీల్చడం వల్ల 12 లక్షల మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరం. నోటి క్యాన్సర్ల ముప్పు: పొగాకును ఏ రూపంలో (సిగరెట్, బీడీ, గుట్కా, ఖైనీ) తీసుకున్నా అందులో కనీసం 70 రకాల క్యాన్సర్ కారక రసాయనాలు ఉంటాయి. ఇవి నోటి లోపలి పొరను దెబ్బతీసి ల్యూకోప్లాకియా (తెల్లటి మచ్చలు), ఎరిత్రోప్లాకియా (ఎర్రటి మచ్చలు) వంటి క్యాన్సర్ ముందస్తు లక్షణాలకు దారితీస్తాయి. అవయవాలపై ప్రభావం: ఊపిరితిత్తుల క్యాన్సర్, పక్షవాతం, గుండె జబ్బులు, దీర్ఘకాలిక శ్వాసకోస సమస్యలకు పొగాకే ప్రధాన కారణం.

**చట్టాలు – కఠిన అమలు అవసరం**

పొగాకు నియంత్రణకు మనదేశంలో 'కోట్పా' (COTPA2003) చట్టం అందుబాటులో ఉన్నప్పటికీ, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, పాఠశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై మరింత కఠినంగా నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని చట్టపరమైన నిపుణులు, సామాజిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యువతను తప్పుదోవ పట్టించేలా డిజిటల్, సోషల్ మీడియా వేదికల్లో వచ్చే పరోక్ష ప్రకటనలను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఒక్క అడుగు.. ఎంతో మార్పు! పొగాకు వ్యసనాన్ని వదిలించుకోవడం అసాధ్యమేమీ కాదు. దృఢ సంకల్పం, కుటుంబ సభ్యుల మద్దతు, అవసరమైతే వైద్యుల కౌన్సిలింగ్ ద్వారా ఈ మహమ్మారి నుండి విముక్తి పొందవచ్చు. రేపటి ఆరోగ్యకరమైన సమాజం కోసం నేడే పొగాకును వీడదాం... ప్రాణాలను కాపాడుకుందాం అని వైద్య నిపుణులు పిలుపునిస్తున్నారు.

# ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండగానే మున్సిపల్ షాపుల వేలం

**నందిగామ , మే 30: మనసులో మాట**

జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాల వేలం ప్రక్రియపై వివాదం నెలకొంది. వేలం నిర్వహణలో పారదర్శకత లోపించిందని ఆరోపిస్తూ స్థానికులు, ఫిర్యాదుదారులు మున్సిపల్ అధికారులకు వరుసగా ఫిర్యాదులు సమర్పించారు.

ఫిర్యాదుదారుల వివరాల ప్రకారం, మే 29న షాపుల వేలం ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై మున్సిపల్ అధికారులకు లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేశారు. వేలం నోటిఫికేషన్, ప్రచారం, అర్హత నిబంధనలు, పాల్గొనే వారికి సమాన అవకాశాలు కల్పించడంపై సందేహాలు వ్యక్తం చేస్తూ వివరణ కోరినట్లు తెలిపారు.

అయితే తమ ఫిర్యాదుపై ఎలాంటి స్పష్టమైన సమాధానం లేదా అధికారిక సమాచారం ఇవ్వకుండానే మరుసటి రోజైన మే 30న వేలం ప్రక్రియ నిర్వహించారని వారు ఆరోపిస్తున్నారు. ప్రజల అభ్యంతరాలు మరియు ఫిర్యాదులను ముందుగా పరిశీలించకుండా వేలం నిర్వహించడం వల్ల ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.

వేలం నిర్వహణకు ముందు వచ్చిన ఫిర్యాదులను అధికారులు పరిశీలించారా? వాటిపై ఏవైనా చర్యలు తీసుకున్నారా? ఫిర్యాదుదారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదు? అనే ప్రశ్నలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి.

మరోవైపు, మున్సిపల్ కమిషనర్ పదవీ విరమణకు ముందు రోజు ఈ ప్రక్రియ పూర్తి కావడం కూడా స్థానికంగా చర్చకు దారితీసింది.

ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులు మరియు వేలం నిర్వహణ విధానంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారుల అధికారిక వివరణ రావాల్సి ఉంది. అధికారుల స్పందన అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.





# మహిళా భద్రత, సాధికారతపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన

- ఆపరేషన్ దండాయన పోస్టర్ ఆవిష్కరణ
- మహిళలపై నేరాలకు పాల్పడితే దండన తప్పదు
- ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్

**చీరాల మే 30( మనసులో మాట)**



మహిళలపై నేరాలకు పాల్పడితే దండన తప్పదని, మహిళలపై జరిగే నేరాల విషయంలో బాపట్ల జిల్లా పోలీస్ శాఖ 'జీరో టాలరెన్స్' పాలసీని అవలంబిస్తోందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ తెలిపారు. స్థానిక కొత్తపేటలో గల రావి జయలక్ష్మి సుబ్బారాయుడు కల్యాణ మండపంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మహిళల భద్రత, సాధికారతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆపరేషన్ దండాయన" పోస్టర్‌ను జిల్లా ఎస్పీ గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి చీరాల పట్టణం పరిసర ప్రాంతాల నుంచి సుమారు 1,000 మంది మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో మహిళలు, బాలికలపై జరిగే నేరాల విషయంలో పోలీస్ శాఖ 'జీరో టాలరెన్స్' పాలసీని అవలంబిస్తోందన్నారు. నిందితులు ఎంతటి ప్రభావశీలులైనా చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు. మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, మహిళా సంబంధిత కేసుల్లో నిర్దేశిత 60 రోజుల్లోగా పక్కాగా దర్యాప్తు పూర్తి చేసి, కోర్టుల్లో చార్జిషీట్ దాఖలు చేయడం తప్పనిసరి చేశామన్నారు.

తీవ్రమైన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి, నిందితులకు అత్యంత వేగంగా కఠిన శిక్షలు పడేలా పోలీస్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు. మహిళలపై నేరాలకు పాల్పడితే చట్టం నుంచి తప్పించుకోవడం ఎవరికైనా అసాధ్యమని హెచ్చరించారు. జిల్లాలో మహిళా సంబంధిత కేసుల్లో పక్కా ఆధారాలతో నిందితులకు కోర్టుల ద్వారా కఠిన శిక్షలు పడేలా చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు మహిళలపై నేరాలకు పాల్పడిన 37 మందికి కోర్టుల ద్వారా జైలు శిక్షలు ఖరారయ్యాయని తెలిపారు. ఇందులో 6 మందికి జీవిత ఖైదు, మరో 5 మందికి 20 సంవత్సరాల సుదీర్ఘ జైలు శిక్ష, 26 మందికి పది సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ కాలం జైలు శిక్షలు పడేలా పోలీస్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని తెలిపారు.

రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహిళా మరియు శిశు భద్రత విభాగం ఐజీ శ్రీమతి రాజకుమారి, ఐపీఎస్ పర్యవేక్షణలో "స్పీడ్ ట్రయల్ మానిటరింగ్" విధానాన్ని ఏపీ పోలీస్ శాఖ పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, గృహహింస, పోక్సో కేసుల్లో నేరస్తులపై శిక్షలు పడేలా చేయడం, నేరాల నియంత్రణ లక్ష్యంగా "ఆపరేషన్ దండాయన" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930, పిల్లలపై వేధింపులు లేదా బాలల రక్షణ కోసం 1098, గృహహింస వేధింపుల కోసం 181 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఒకవేళ ఈ నంబర్లన్నీ గుర్తుంచుకోవడం కష్టమైతే, నేరుగా 112కు కాల్ చేసి సమాచారం అందించవచ్చని వివరించారు.

# పేదల పక్షపాతి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

- **2026 టిడిపి మహానాడు సందర్భంగా నియోజకవర్గ పేదలకు ధూళిపాళ్ళ తీపి కబురు బహుమతి**




**పెదకాకాని, మే 30. మనసులో మాట:** రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాలను వేధిస్తున్న 22A ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ సమస్యకు జీవో నెంబర్ 306 ద్వారా కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపడంపై టీడీపీ రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ మరియు టీడీపీ రాష్ట్ర గిరిజన నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ పెదకాకాని మండలం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అహర్నిశలు చేసిన కృషి వల్లే ఈ చారిత్రాత్మక జీవో సాధ్యమైందని వారు కొనియాడారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ మాట్లాడుతూ.. "ఎన్నికల ప్రచార సమయంలో పొన్నూరు నియోజకవర్గంలోని ప్రతి కార్నర్ మీటింగ్‌లోనూ మహిళలు, పేద ప్రజలు తమ ఇళ్లకు రిజిస్ట్రేషన్లు లేక, పిల్లల చదువుల కోసం విద్యా రుణాలు కూడా పొందలేక కన్నీళ్లు పెట్టుకున్న ఘటనలను మన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గుండెల్లో పెట్టుకున్నారు. నాడు ఆయన పేదలకు ఇచ్చిన మాట కోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అసెంబ్లీ వేదికగా గళం విప్పారు, రెవెన్యూ సదస్సుల్లో పోరాడారు, సీఎం కి ప్రత్యేక లేఖలు ఇచ్చి, జిల్లా సమీక్షా సమావేశంలోనూ ప్రత్యేకంగా ప్రస్తావించి ఈ జీవో 306 వచ్చేలా సింహభాగం కృషి చేశారు. గత వైసిపి ప్రభుత్వం పేదల భూములను లాక్కుని, అనుమర్లపూడి లాంటి గ్రామాల్లో దళితుల భూములను అక్రమంగా ఇతరుల పేర్లకు మార్చుకుంటే.మన ధూళిపాళ్ళ మాత్రం పొన్నూరులో సుమారు 7 వేల పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి హక్కు కల్పించి నిజమైన ప్రజా నాయకుడిగా నిలిచారు. ప్రతి పేదవాడి ఇంటి తలుపు తట్టి హక్కు పత్రాలు అందిస్తామన్న ఎమ్మెల్యే నిర్ణయం ఆయన ప్రజా సంకల్పానికి, నిబద్ధతకు నిదర్శనా్నరు. టీడీపీ రాష్ట్ర గిరిజన నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ.. "గత ఐదేళ్ల వైసిపి పాలనలో దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలు ఘోరమైన అన్యాయానికి గురయ్యారు. పేదల సమస్యలను పట్టించుకోని ఆనాడు వైసిపి నేతలు స్వార్థ రాజకీయాలు చేశారు. కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఈ జీవో 306 నిరూపించింది. 10 సంవత్సరాలకు పైబడి అసైన్డ్ స్థలాల్లో నివసిస్తూ ఇంటి పన్ను, కరెంట్ బిల్లులు ఉన్న ప్రతి పేద కుటుంబానికి 22A నుండి మినహాయింపు ఇచ్చి రిజిస్ట్రేషన్ హక్కు కల్పించడం గిరిజన, దళిత, వెనుకబడిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. అసెంబ్లీలో సైతం మా నియోజకవర్గ పేదల సమస్యను బలంగా వినిపించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కి, ఈ చారిత్రాత్మక జీవోను విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి నియోజకవర్గ గిరిజన, బడుగు బలహీన వర్గాల తరఫున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం అని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టిడిపి నేతలు కోలాటపు మాణిక్యరావు,ఇస్తర్ల అమృతరావు తదితరులు పాల్గొన్నారు

## పిల్లలను దత్తత ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది



- **కలెక్టర్ డా. వినోద్ కుమార్**

**బాపట్ల మే 30 (మనసులోమాట):** జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ బాపట్ల జిల్లా వారి ఆధ్వర్యంలో శిశు గృహ నందు ఆశ్రమం పొందుతున్న పాప మరియు బాబు ను కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ బాపట్ల చేతుల మీదుగా చెన్నైకి చెందిన దత్తత తల్లిదండ్రులకు కారా నూతన మార్గదర్శకాలు అనుసరించి దత్తత ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా మ్యాజిస్ట్రేట్ మాట్లాడుతూ.....బాపట్ల జిల్లా నుండి పిల్లలను దత్తత ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని, పిల్లలు లేని తల్లిదండ్రులు పిల్లల కొరకు మిషన్ వాత్సల్య పోర్టల్ నందు నమోదు చేసుకున్న యెడల వారికి ప్రభుత్వం నుండి చట్టబద్ధమైనటువంటి దత్తత ద్వారా పిల్లల్ని ఇవ్వడం జరుగుతుంది అని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో పి.పురుషోత్తమరావు జిల్లా బాలల పరిరక్షణ అధికారి, జి.కృష్ణ బాలల సంరక్షణ అధికారి, రోజిలిన్ శిశు గృహ మేనేజర్, దత్తత తల్లిదండ్రులు, ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## అనాసాగరంలో కాస్ట్యూమ్ జ్యువెలరీ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ మే 30 మనసులో మాట:** పట్టణ పరిధిలోని అనాసాగరం గ్రామంలో శనివారం నిర్వహిస్తున్న యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలోని కాస్ట్యూమ్ జ్యువెలరీ శిక్షణ శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళలతో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖాముఖిగా మాట్లాడి, వారికి అందిస్తున్న శిక్షణ విధానం, ఉపాధి అవకాశాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి తెలుసుకున్నారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలకు అండగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు.ప్రభుత్వం మహిళల సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటునందిస్తోందని తెలిపారు. కాస్ట్యూమ్ జ్యువెలరీ వంటి వృత్తి ఆధారిత శిక్షణలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.శిక్షణా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, శిక్షణ సంస్థ ప్రతినిధులు మరియు శిక్షణార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలి

- **డాక్టర్ శ్రావణ్ బాబు**



**పెదకాకాని, మే 30. మనసులో మాట:** మండల కేంద్రమైన పెదకాకాని లోని ప్రభుత్వ వైద్యశాలను గుంటూరు జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి, డాక్టర్. ఏ శ్రావణ బాబు శనివారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకి,రోగులకి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అందుబాటులో ఉన్న మందులను ఆసుపత్రి రికార్డులను, పరిసరాలలో శుభ్రత ను తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని కాన్పుల గది మందులు నిర్వహించు స్టోర్స్, వ్యాక్సిన్ నిల్వ చేయు పరికరాలను తనిఖీ చేశారు. అనంతరం ఆరోగ్య కేంద్రం పరిధిలోని 5గురు లబ్ధిదారులకు అందచేసిన హెచ్పీవీ వ్యాక్సినేషన్ పర్యవేక్షించారు. అంతేకాకుండా ఆసుపత్రి కి వొచ్చే రోగులకు అందచేయు సేవల పట్ల పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృథ్వీ లత, పి.హెచ్.సి సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రాణాలకు భరోసా.. సీఎం సహాయనిధి..

- 90 మంది లబ్ధిదారులకు రూ.63.89 లక్షల చెక్కుల పంపిణీ..
- కష్టాల కడల అప్పుల ఊబి...



**నందిగామ, మే 30 మనసులో మాట:**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్న ప్పటికీ పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడంలో కూటమి ప్రభుత్వం ఎక్కడా వెనుకంజ వేయడం లేదని ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం పాత బస్టాండ్ సెంటర్‌లోని బాబు జగ్జీవన్ రామ్ బిల్డింగ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కూటమి నేతలతో కలిసి 90 మంది లబ్ధిదా రులకు మొత్తం రూ.63 లక్షల 89 వేల 859 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నేరుగా అందజే శారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి గొప్ప వరంగా నిలుస్తోందన్నారు. చెక్కులు అందు కున్న లబ్ధిదారులు భావోద్వేగానికి లోనై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మా బాధలకు భరోసాగా సీఎం సహాయనిధి నిలిచింది. ప్రభుత్వం చేసిన ఈ సహాయం ఎప్పటికీ మరువలేనిది. మా గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది"అంటూ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి హృదయపూర్వక కృతజ్ఞ తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్య కర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక లోకానికి దిక్సూచి సిఐటియు

- (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్) కె.శరత్...

**బాపట్ల మే30 (మనసులోమాట):**



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణంలోని వ్యవసాయ ఇంజనీరింగ్ సాంకేతిక విద్య కళాశాల వద్ద కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు యూనియన్ నాయకులు ఓ.లక్ష్మణ,నిరంజన్ లు పతాకా విష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు బాపట్ల పట్టణ నాయకులు కె.శరత్ మాట్లాడు తూ.... భారతదేశ కార్మిక వర్గ పోరాట చరి త్రలో మే 30 ఒక మైలురాయి. శ్రామిక జనం హక్కుల రక్షణ కోసం, దోపిడీ రహిత సమాజ స్థాపన కోసం ఎర్ర జెండా ఎత్తిన మహోన్నత శక్తి "సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూ నియన్స్" (సీఐటీయూ). నేడు సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా కార్మిక లోకం పోరాట స్ఫూ ర్తితో ఎర్రజెండాలను ఆవిష్కరించింది. ఫ్యా క్టరీలు,ఆఫీసులు, నిర్మాణ రంగాలు,సంఘ టిత,అసంఘటిత రంగాల కూడళ్లలో జెండా పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది అని అన్నారు. 1970 మే 30న కలకత్తా (కోల్‌కతా) నగరంలో జరిగిన చారి త్రాత్మక సదస్సులో సిఐటియు జన్మించింది. ఆనాటి నుంచి నేటి వరకు, అంటే గడిచిన ఐదు దశాబ్దాలుగా పెట్టుబడిదారీ వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా, కార్మికుల కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ వంటి హక్కుల సాధన కోసం నిరంతరం పో రాడుతూనే ఉంది. కేవలం ఆర్థిక డిమాండ్ల కోసమే కాకుండా, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కూడా సిఐటియు ముందు వరుసలో నిలిచింది. ప్రస్తుత తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిటీష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేలా 4 లేబర్ కోడ్‌లను తీసుకురావ డాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ రంగ సంస్థలైన విశాఖ ఉక్కు, ఎల్ఐసీ, రైల్వేలు, బీఎస్ఎన్ఎల్ వంటి కీలక రంగాన్ని ప్రైవే టీకరించే కుట్రలను తిప్పికొట్టాలని పిలు పునిచ్చారు. ముఖ్యంగా స్కీమ్ వర్కర్లయిన అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కా ర్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించా లని, కనీస వేతనం నెలకు రూ. 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీక రించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను కాపాడుకోగలమని, రాబోయే రోజుల్లో దేశవ్యాప్త ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు,రమేష్ తది తరులు పాల్గొన్నారు.

# విద్యా తో నే నైపుణ్యాభివృద్ధి



కొల్లూరు మే 30(మనసులో మాట):

విద్య వలన సమాజంలో నైపుణ్యాలు విలువలతో కూడిన వ్యక్తులను సన్నద్ధం చేయవచ్చునని దోనేపూడి సెక్టర్ సూప ర్వైజర్ ఫజరున్నిసా అన్నారు. శనివారం దోనేపూడి 3 అంగన్వాడి కేంద్రంలో కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా విద్యా ప్రా ముఖ్యత బాలికలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో ఫజరున్ని సా మాట్లాడుతూ బాలికలు విద్య యొక్క ప్రాముఖ్యత, ఉన్నత విద్య ద్వారా లభించే అవకాశాలు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు ఉద్యోగాల అవకాశాలు, స్వయం ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి కార్య క్రమాల పై అవగాహన కల్పించుకుని సరైన వృత్తిని ఎంచుకోవాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలి అన్నారు. ప్రతి బాలిక తన విద్యను పూర్తి చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నా రు. ప్రభుత్వం బాలికల సంక్షేమం కోసం పలు పథకాలు ను సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్య ప్రాముఖ్యతపై గ్రామంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో అంగన్వాడి హెల్ప ర్లు, కిశోరి బాలికలు పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన శిబిరంలో ఘనంగా జాతీయ సృజనాత్మకత దినోత్సవం



**తెనాలి మే30(మనసులో మాట):**

వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం స్థానిక నెహ్రూ రోడ్ లోని శాఖా గ్రంథాలయం నందు జాతీయ సృజనా త్మక దినోత్సవ సభ సాహితీ వేత్త ఆళ్ల నా గేశ్వర రావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సహజ కవి డాక్టర్ ఐనాల మల్లేశ్వర రావు మాట్లాడుతూ సృజన అనేది పుట్టుకలోనే వస్తుందని,సా ధన చేసి దాన్ని వృద్ధి చేసుకోవాలని వేసవి శిక్షణ పొందుతున్న విద్యార్థులకు తెలియజే శారు. ఆత్మీయ అతిథి గా విచ్చేసిన యర్రం శెట్టి హనుమంత రావు నేటి బాలలే రేపటి పౌరులు గా మారేది సృజన వలనే అని అన్నారు. ప్రముఖ చిత్రకారులు ఎన్.జయ శేఖర్ ని గ్రంథాలయ సిబ్బంది , అతిథులు సత్కరించారు.సభలో ప్రముఖ పద్య కవి విష్ణు మొలకల భీమేశ్వర ప్రసాద్, గుంటు పల్లి శ్రీ హరి ప్రసాద్, అహమ్మద్ హుస్సేన్, నాగేంద్రయ్య సృజనాత్మక గురించి విద్యా ర్థులకు వివరించారు. గ్రంథాలయ అధికారి కె.పూర్ణచంద్ర రావు, రికార్డు అసిస్టెంట్ ఎస్. లావణ్య సుధ హెల్పర్ కె. పద్మావతి కార్యక్ర మంను పర్యవేక్షించారు.ఈకార్యక్రమంలో పాఠకులు వేసవి శిక్షణ పొందుతున్న విద్యా ర్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చీరాల మున్సిపాలిటీని పూర్తి పరిశుభ్రంగా తీర్చిదిద్దుతాం

- శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య

**చీరాల మే 30( మనసులో మాట):**



"ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం ద్వారా చీరాల మున్సిపాలిటీని స్వచ్ఛంగా తీర్చి దిద్దుతామని శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య అన్నారు. శనివారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 31 వ వార్డులో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించిన సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర' మహాయజ్ఞంలో భాగంగా మే 22 నుండి జూన్ 20 వరకు నాలుగు వారాల పాటు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమం ముమ్మరంగా చేపట్టడం జరిగిందన్నారు. శాసనసభ్యుల ఆధ్వర్యం లో చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్ర మంలో మున్సిపాలిటీ కమిషనర్ జోసెఫ్ డేనియల్, మున్సిపాలిటీ సిబ్బంది, హాజరు కావడం జరిగింది. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ద్వారా మున్సిపాలిటీని మరింత స్వచ్ఛంగా తీ ర్చిదిద్దాలని లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం కంటే ముందుగా నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా ప్రతిరోజు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈనాటి కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ప్రజలు, మాజీ మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, స్థానిక తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



## పుతుంబాక వెంకటపతి 33వ వర్ధంతి సభ



**చిలకలూరిపేటమే 30 మనసులో మాట:**

రాష్ట్ర కమిటీ సభ్యులుగా, ఉమ్మడి గుంటూరు జిల్లా సిపిఎం కార్యదర్శి గా,ఊటుకూరు గ్రామ సర్పంచిగా, ఫిరంగిపురం ప్రెసిడెంట్ గా గ్రామాల్లో ఉన్న రైతులు కార్మికులు సామాజిక ప్రజల కోసం నిరంతరం పనిచేసిననాయకులు,సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన కామ్రేడ్ పుతుంబాక వెంకటపతి 33వ వర్ధంతి సభ స్థానిక పండరి పురంలో 2వ లైన్లో గల సిపిఎం కార్యాలయంలో సా తులూరి లూథర్ అధ్యక్షతన ఘనంగా జరి గింది. సినియర్ నాయకులు సాతులూరి బాబు, పట్టణ కమిటీ కార్యదర్శి పేరుబో యిన వెంకటేశ్వర్లు పుతుంబాక వెంకటపతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్ర జా సంఘాల నిర్మాణాలు రైతాంగ ఉద్య మాలు, పోరాటాల్లో దళిత బడుగు బలహీన వర్గాల ప్రజా సమస్యలను అసెం బ్లీలో వినిపించిన ఉద్యమకారులు కామ్రేడ్ పుతుంబాక వెంకటపతి అని అన్నారు. నాగార్జున సాగర్ ఉద్యమంలో రై తాంగాన్ని సమీక రించి పోరాటంలో ముందున్న నాయకుడ న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతి రే కంగా అఖిల పక్ష, వామ పక్ష,లౌకిక వాద పార్టీను సమీకరించి పోరా డా రన్నారు. ఆయన ఆశయాలను నెర వే ర్చడం అంటే ప్రజా సంఘ నిర్మాణం చేయ్య, కమిటీలు, ప్రజాసంఘాల సభ్యత్వాలు చేర్పించి ప్రజా సంఘం నుంచి పార్టీ సభ్యులుగా కార్యకర్త లను తయారు చేయుటమన్నారు. ఆయ న ఆశయాలు అనుగుణంగా నేడు యువత ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్. జేమ్స్, పి. భారతి, పి. శ్రీనివాస రావు పి. శివపార్వతి, బి. కోటా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన





**చీరాల మే 30( మనసులో మాట):**

మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా 31 వ వార్డు నందు 70 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు మరియు డ్రైన్ కు శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య శనివారం శంకుస్థాపన చేశారు. పట్టణంలో స్థానికంగా పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించడం జరిగింది. పరిశీలనలో 31 వ వార్డులో క్రిస్టియన్ సమాధుల యందు 19 లక్షలతో నిర్మితమౌచున్న అభివృద్ధి పనులను కారంచేడు రోడ్డు నుండి సెయింట్ ఆన్స్ హైస్కూల్ వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇదే క్రమంలో వార్డులో చాలా కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో పట్టణంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జోసెఫ్ డేనియల్, మాజీ మున్సిపల్ చైర్మన్ మీంచాల సాంబశివరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3న విజ్ఞాన్స్ వర్సిటీలో "గూగుల్ ఏఐ ల్యాబ్" ప్రారంభోత్సవం




**చేబ్రోలు మే 30(మనసులో మాట ):**

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ వర్సిటీలోని అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం, గూగుల్ క్లౌడ్‌ల సంయుక్త భాగస్వామ్యంతో అత్యాధునిక "గూగుల్ ఏఐ ల్యాబ్"ను జూన్ 3న విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించనున్నట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో "గూగుల్ ఏఐ ల్యాబ్"కు సంబంధించిన పోస్టర్‌లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆవిష్కరించారు. ఈ ఏఐ ల్యాబ్ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. గూగుల్ ఏఐ ల్యాబ్‌ను ప్రారంభించడానికి ఎడ్‌టెక్ అండ్ మిడ్‌మార్కెట్ గూగుల్ క్లౌడ్ కంట్రీ డైరెక్టర్ పబ్లిక్ సెక్టర్ ఆశిష్ వాట్టల్, గూగుల్ క్లౌడ్‌లోని ఎడ్యుకేషన్ - ఎడ్‌టెక్ ఇండియా హెడ్ వైభవ్ కుమార్, గూగుల్ క్లౌడ్‌లోని ఎడ్యుకేషన్ రీజినల్ హెడ్ నవిషా ప్రభాకర్, గూగుల్ క్లౌడ్‌లోని సొల్యూషన్ ఆర్కిటెక్ట్ ప్రతిక్ష ఆనంద్, గూగుల్ పార్ట్నర్ సంస్థకు చెందిన హెనోటిక్ గ్రూప్ సీఈవో బీ.మల్లేశు తదితరులు పాల్గొననున్నారని వెల్లడించారు. ఈ గూగుల్ ఏఐ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై ప్రాయోగిక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వడం, స్టార్టప్ మరియు ఇన్నోవేషన్ కార్యక్రమాలను ప్రోత్సహించడం ఈ ల్యాబ్ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ల్యాబ్‌లో భాగంగా విద్యార్థులకు పలు ఆధునిక గూగుల్ ఏఐ వేదికలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు మరియు అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణ అందించనున్నారు. ముఖ్యంగా జెమిని మరియు నోట్‌బుక్‌ఎల్‌ఎం వినియోగంపై ప్రత్యేక శిక్షణ, గూగుల్ హ్యాకథాన్‌లలో పాల్గొనేందుకు ప్రత్యేక మద్దతు, పరిశ్రమ నిపుణుల నుంచి మెంటర్‌షిప్, గూగుల్ డిజిటల్ క్యాంపస్‌కు యాక్సెస్, గూగుల్ క్లౌడ్ స్కిల్స్ బూస్ట్ ప్లాట్‌ఫారమ్ ద్వారా శిక్షణ, గూగుల్ బూట్‌క్యాంప్‌ల నిర్వహణ, కెరీర్ ఫెయిర్‌ల ద్వారా ఇంటర్న్‌షిప్‌లు మరియు ఉద్యోగ అవకాశాలు, గూగుల్ సర్టిఫికెట్లు మరియు స్కిల్ బ్యాడ్జ్‌లు, ఇండస్ట్రీ రెడీ స్కిల్స్ అభివృద్ధి, ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాస విధానం ఉంటుందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు పలు అంతర్జాతీయ ప్రమాణాల గూగుల్ క్లౌడ్ సర్టిఫికేషన్ కోర్సులను కూడా అందించనున్నారు. వాటిలో గూగుల్ క్లౌడ్ సెక్యూరిటీ, గూగుల్ క్లౌడ్ డేటా అనలిటిక్స్, గూగుల్ క్లౌడ్ కంప్యూటింగ్, గూగుల్ క్లౌడ్ ఇంజినీరింగ్, గూగుల్ క్లౌడ్ జెన్ ఏఐ స్కిల్ బాడ్జ్, గూగుల్ క్లౌడ్ డిజిటల్ లీడర్, గూగుల్ క్లౌడ్ అసోసియేట్ క్లౌడ్ ఇంజినీర్ వంటివి ఉన్నాయన్నారు. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంతో పాటు పరిశోధన, స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ కార్యక్రమాల్లో ముందంజలో నిలిచే అవకాశముందని పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలి సిఐటియు




**పెదకాకాని, మే 30. మనసులో మాట:**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నన్నపనేని శివాజీ మాట్లాడుతూ, ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచిందని విమర్శించారు. ఇప్పటికే వాహన ఫిట్‌నెస్ ఛార్జీలు, రోడ్డు ట్యాక్స్‌లు, టోల్ చార్జీలు, స్పేర్ పార్ట్‌స్‌పై జీఎస్టీ, వివిధ రకాల ఫీజులు, పెనాల్టీలు పెరగడంతో రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. ఫైనాన్స్ కిస్తీలు చెల్లించలేక డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇంధన ధరల పెంపు మరింత భారంగా మారిందన్నారు. ఇంధన ధరల పెరుగుదలతో రవాణా చార్జీలు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలపై ప్రభావం పడుతుందని, ప్రజలపై అదనపు భారం మోపబడుతుందని తెలిపారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. జూన్ 1న ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఆటో, లారీ స్టాండ్ల వద్ద డ్రైవర్స్ డే సభలు, జెండా ఆవిష్కరణలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆటో కొనుగోళ్లకు సబ్సిడీతో వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని, జీవో నెం.21ను రద్దు చేయాలని, ఫీజులు, పెనాల్టీలు, ఇన్సూరెన్స్ ప్రీమియంలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు పట్టణాల్లో పార్కింగ్ స్థలాలు కల్పించాలని, రాపిడో యాప్ ద్వారా వ్యక్తిగత వాహనాలతో ప్రయాణికుల రవాణాను నిషేధించాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# వేటపాలెంలో వరుస దొంగతనాలు.. పోలీసుల పనితీరుపై ప్రజల అసంతృప్తి

**వేటపాలెం మే 30 మనసులో మాట:**




బాపట్ల జిల్లా : వేటపాలెం మండలంలో వరుస దొంగతనాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. వేటపాలెంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఓ మెడికల్ షాపు వద్ద సైకిళ్లు దొంగిలించిన ఘటన సీసీ కెమెరాల్లో నమోదైనట్లు స్థానికులు తెలిపారు. అంతకుముందు వారం రోజుల క్రితం అమరావతి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపు ఎదురుగా నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనం కూడా అదే వ్యక్తి దొంగతనం చేసినట్లు సీసీ ఫుటేజీలో గుర్తించినట్లు సమాచారం. అయితే ఘటనలు జరిగి పది రోజులు గడుస్తున్నా నిందితుడిని పట్టుకోలేకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరాల్లో దృశ్యాలు నమోదైనా చర్యలు కనిపించడం లేదని, దీంతో పోలీసుల పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. నిన్న బైక్, ఈరోజు సైకిల్ , మరల గ్యాస్ సిలిండర్లు దొంగతనాలు వరుసగా జరిగితే రేపు మరే వస్తువులు లక్ష్యంగా మారతాయోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. వేటపాలెంలో పోలీసులు నిఘా పెంచి, వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని త్వరితగతిన పట్టుకుని చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ గా బాధ్యతలు స్వీకరించనున్న

- **డాక్టర్ సుందరాచారి**
- **జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా డా. ఎన్.వి.వి. సుందరాచారి కి అదనపు బాధ్యతలు**

**గుంటూరు మే 30 (మనసులో మాట):**



గుంటూరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్‌గా సేవలందిస్తున్న డా. ఎస్.ఎస్.వి. రమణగారు ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న నేపథ్యంలో, వైద్య విద్యా సంచాలకుల కార్యాలయం (డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్) గుంటూరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెంట్ పూర్తి అదనపు బాధ్యతలను ప్రస్తుతం గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న డా. ఎన్.వి.వి. సుందరాచారిగారికి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు వైద్య కళాశాలలో డా. సుందరాచారి నాయకత్వంలో గత కొంతకాలంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు విశేష గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, ఆధునిక సాంకేతిక వనరుల కల్పన, ప్రజా ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు వంటి అనేక కార్యక్రమాలు ఆయన హయాంలో విజయవంతంగా అమలయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో కూడా ఇదే తరహా అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని పలువురు వైద్యులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా. సుందరాచారి గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో జీజీహెచ్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొలుసు పార్థసారథి

**బాపట్ల మే 30 మనసులో మాట:**



బాపట్ల పట్టణంలోని ప్యాడిసన్ పేటలో ఒక కోటి ఇరవై లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,రాష్ట్ర గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు,జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,ఆర్.డి.ఓ గ్లోరియా,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తాతా జయప్రకాష్ నారాయణ ,పమిడి భాస్కరరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తల సంక్షేమానికి రూ.5 లక్షల విరాళం ప్రకటించిన బాజీ చౌదరి



**నకరికల్లు మే 30, మనసులో మాట:**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధికి కనుమూరి బాజీ చౌదరి రూ.5 లక్షల విరాళం అందజేశారు. డిజిటల్ మహానాడు-2026 విజయవంతం లక్ష్యంతో పాటు పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఈ విరాళం ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆయనను అభినందించారు.

# రోడ్లు, డ్రైనేజీల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పార్థసారథి



**బాపట్ల మే 30 మనసులో మాట:**

బాపట్ల పట్టణం ప్యాడిసన్ పేటలో వివధ వార్డులలో మూడు కోట్ల నిధులతో నిర్మించబోయే రోడ్లు మరియు డ్రైనేజీల శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ తో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,రాష్ట్ర గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు,జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తాతా జయప్రకాష్ నారాయణ,ఆర్ .డి.ఓ. గ్లోరియా, బాపట్ల పట్టణ మున్సిపల్ జి.కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల మార్కెట్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి,మరియు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మారుతున్న అత్యాధునిక కాలంలో నైతిక విలువలతో కూడిన బోధన అవసరం

- విద్యాశాఖధికారి సలీం భాషా

**గుంటూరు మనసులో మాట న్యూస్ మే 30:**





మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా బోధన చేయవలసిన అవసరం ఉన్నదని, విద్యార్థులందరూ నైతిక విలువలకు కట్టుబడే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష అన్నారు. గుంటూరు నగరంలోని TJPS కళాశాల లో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని డిఆర్పీల కు జరుగుతున్న FLN జ్ఞాన ప్రకాష్ శిక్షణా కార్యక్రమంను తనిఖీ చేసిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్న డిఆర్పి లందరూ ఐదు రోజులపాటు మంచినైపుణ్యమును సంపాదించి దాని ద్వారా తమ జిల్లాలలో వివిధ మండలాలకు కేటాయించబడిన వారందరు ప్రాథమిక పాఠశాలల్లో ఒకటవ తరగతి మరియు రెండవ తరగతి బోధించే ఉపాధ్యాయులకు జూన్ 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది కాబట్టి అందరూ తప్పక అన్ని రకాల నైపుణ్యాలను కలిగి ఉండే విధంగా శిక్షణ పొందవలసినది గా వారు అన్నారు రాష్ట్ర ప్రభుత్వము ఎండల దృష్ట్యా AC గదులలో శిక్షణ ఇవ్వడం తో పాటు వారికి సౌకర్యాలు కూడాAC గదులు కేటాయించటం ఎంతో అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలనాడు ఏఎమ్ఓ శ్రీ పూర్ణచంద్ర మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల నుండి ముగ్గురు డిఆర్పీలు పాల్గొన్నారని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు అదేవిధంగా ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశమును ఆయా మండలాల్లో బోధించవలసి ఉంటుందని అన్నారుSCERT పరిశీలకురాలు శ్రీమతి మాధవి మాట్లాడుతూ విద్యార్థులకు, తల్లిదండ్రులకుప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం ఏర్పడే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేసే విధంగా కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమం లో గుంటూరు AMO రమ్య , ఎస్ఆర్పిలు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పార్థసారథి



**బాపట్ల మే 30 మనసులో మాట:**

బాపట్ల పట్టణం డి.ఎస్పి ఆఫీస్ రోడ్డులో ఏడు కోట్ల రూపాయలతో నూతనంగా సెమీ ఇండోర్ సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ తో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,రాష్ట్ర గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు,జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తాతా జయప్రకాష్ నారాయణ,ఆర్ .డి.ఓ. గ్లోరియా, బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, బాపట్ల మార్కెట్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి,మరియు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్థల వివాదంలో ఇరువర్గాలపై కేసు నమోదు

**చిలకలూరిపేట రూరల్ మే 30 మనసులో మాట:**




చిలకలూరిపేట రూరల్: మండల పరిధి లోని వేలూరు గ్రామంలో నాలుగు సెంట్ల నివాస స్థలం విషయమై వంజా జైపాల్ రావు, వంజా సురేంద్రరావుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ గొడవపై ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. వారి ఫిర్యాదుల మేరకు చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ జి. అనిల్ కుమార్ కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## లోకేశ్ ను రాజకీయంగా ఎదుర్కోలేకనే, జగన్ కొత్త కట్టుకథలు

- డీఎస్సీలో అక్రమాలు జరిగినట్టు జగన్ కు కలవచ్చిందా..ఆత్మలు చెప్పాయా? : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట మే 30 మనసులో మాట:**



“కూటమిప్రభుత్వంలో, టీడీపీలో జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్న మంత్రి నారా లోకేశ్ ను రాజకీయంగా ఎదుర్కోవడం అసాధ్యమని తెలిసే.. జగన్, వైసీపీనేతలు డీఎస్సీలో అక్రమాలంటూ కొత్త కట్టుకథలు మొదలు పెట్టారు. జగన్ ఐదేళ్లలో సాధించలేని నిరుద్యోగుల దశాబ్దాల కలను, లోకేశ్ కేవలం 150 రోజుల్లో నిజం చేశారు. 16,347 పోస్టుల భర్తీతో ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాల్లో శాశ్వత వెలుగులు నింపారు. తనవల్ల కాని ఇలాంటి అసాధ్యాలను లోకేశ్ ఆచరణ సాధ్యం చేస్తూ, ప్రజల మనసులు గెలుస్తున్నాడన్న అక్కసు, భరించలేని ఈర్ష్య, అసూయతోనే జగన్ డీఎస్సీలో అక్రమాలంటూ గగ్గోలు పెడుతున్నాడు. మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగినట్టు జగన్ కు పగటి కల వచ్చిందా? లేక ఆయనకు మాత్రమే కనిపించే ఆత్మలేమైనా చెప్పాయా? డీఎస్సీకి సన్నద్ధులై, మోసపోయిన అభ్యర్థులెవరైనా ఆయన్ని కలిసి తగిన సాక్ష్యాధారాలిచ్చి, తమకు అన్యాయం జరిగిందని చెప్పారా? ఏ ఆధారాలతో జగన్.. వైసీపీ నేతలు డీఎస్సీలో అక్రమాలని విషప్రచారం చేస్తున్నారు? వారివద్ద ప్రభుత్వం తప్పుచేసినట్టు సరైన ఆధారాలుంటే, న్యాయస్థానాలను ఆశ్రయించైనా నిరుద్యోగులకు న్యాయం చేయవచ్చు కదా! జగన్ విధానం మొదటినుంచీ అదే. ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ లపై బురదజల్లడం.. తప్పించుకు తిరగడం. అసెంబ్లీకి వచ్చి ప్రజాసమస్యలపై, ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలపై మాట్లాడే ధైర్యం లేని జగన్.. అబద్ధాలు, అసత్యాలతో అడ్డగోలు విమర్శలతో ప్రజల్లో పరపతి పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు.

33 శాతం రిజర్వేషన్ల నిర్ణయంతో లోకేశ్ ‘రియల్ హీరో’ అయ్యాడు. కేంద్రప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును అమలుచేసినా, చేయకపోయినా పార్టీలో, పదవుల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామన్న మంత్రి లోకేశ్ నిర్ణయంపై నారీమణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. మహానాడు వేదికపై ప్రకటించిన అనూహ్య నిర్ణయంతో లోకేశ్ మహిళల రియల్ హీరో అయ్యాడు. వెలకట్టలేని, ఎప్పటికీ తరిగిపోని మహిళాభిమానంతో ఆయన తిరుగులేని భావినాయకుడు కానున్నారు. మగువల మనసెరిగి, వారి ప్రేమాభిమానాలు పొందేలా వ్యవహరిస్తున్న లోకేశ్ ఆలోచనావిధానంతో పోలిస్తే.. ఆస్తికోసం తల్లిని, చెల్లిని గెంటేసిన జగన్ ఎందుకు పనికొస్తాడంటూ అక్కచెల్లెళ్లు వైసీపీ అధినేతపై దుమ్మెత్తిపోస్తున్నారు. నా అక్కచెల్లెళ్లు అంటూ నమ్మించి నట్టేటముంచాడని శాపనార్థాలు పెడుతున్నారు.” అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈనెల 3న లలిత హాస్పిటల్ ప్రారంభోత్సవం..

- ఏర్పాట్లను సమీక్షించిన కమిషనర్

**గుంటూరు మే 30 (మనసులో మాట):**



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూన్ 3న పివియస్ లలితా హాస్పిటల్ ప్రారంభోత్సవానికి రానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ... పరిశీలించి, అన్ని పకడ్బందీగా చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, పర్యటన మార్గం, హాస్పిటల్లో ప్రారంభోత్సవ విభాగాలు, సభా వేదిక, హాస్పిటల్ వెలుపల పారిశుద్యం పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయాలని జిఎంసి ప్రజారోగ్య అధికారులను ఆదేశించారుర్యటనలో లలితా హాస్పిటల్ డాక్టర్ రాఘవ శర్మ, ఆర్డీఓ శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్ బి. శ్రీనివాసరావు, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్ పాల్గొన్నారు.